# ధాన్యం అన్ లోడింగ్ కోసం హమాలీల సంఖ్య పెంచాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-ధాన్యం కొనుగోలు ప్రక్రియపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే-21:(ప్రజాజ్యోతి )ధాన్యం అన్ లోడింగ్ చేయడంపై ప్రత్యేక దృష్టిసారించాలని, హమాలీల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం సేకరణ, తూకం వేసిన బస్తాల తరలింపు, వాహనాలు, హమాలీల సంఖ్య పెంచడం,


ప్రజాజ్యోతి

కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

శుక్రవారం 22, మే 2026 www.prajajyothinews.com పేజీలు :10





# కరీంనగర్ కార్పొరేషన్ కు..
# నిధుల వరద

- యూసీఎఫ్ కింద రూ.840 కోట్ల విలువైన పనులకు ఆమోదం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో నిధులు
- హర్షం వ్యక్తం చేసిన మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు

కరీంనగర్ బ్యూరో, మే 21(ప్రజాజ్యోతి) కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు నిధుల వరద రానుంది. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) స్కీం కింద కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం రూ. 840 కోట్ల విలువైన పనులకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ మేరకే కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ కార్యదర్శి హీరాలాల్ మిశ్రా నుండి తాజాగా రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ అందింది. ఈ నిధులతో కరీంనగర్ లో స్కై వాక్ లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జీలు, మోడల్ రోడ్లను నిర్మించనున్నారు. డ్రైంఖన్లనుపునరుద్ధరించనున్నారు. వరద నీటి నివారణ చర్యలకు సంబంధించిన కార్యక్రమాలను అమలు చేయనున్నారు.

# నిప్పులుచెరుగుతున్న భానుడు



వేములవాడ,మే,21:ప్రజాజ్యోతి. ఎండలు దంచి కొడుతున్నాయి. భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండటంతో వేములవాడ పట్టణాలతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. బుధవారం జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రతలు 46 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదవ్వడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మధ్యాహ్నం వేళ బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. ఎండ తీవ్రతకు రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఉదయం10 గంటల నుంచే ఎండ ప్రభావం ఎక్కువగా ఉండటంతో ప్రధాన కూడళ్లు వెలవెలబోతున్నాయి. వాహనదారులు, పాదాచారులు తీవ్ర

## ప్రభుత్వ లక్ష్యం మేరకు ఉపాధి
# హామీ పనులు చేయాలి

– జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

– ఉపాధి హామీ పనులు, ధాన్యం కొనుగోలు కేంద్రంలో పరిశీలన



తంగళ్ళపల్లి మే 21: (ప్రజా జ్యోతి) ప్రభుత్వ లక్ష్యం మేరకు ఉపాధి హామీ పనులు చేయించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఊర చెరువులో జల సంచాయ్ – జన్ భాగిదారి కింద ఉపాధి హామీ పనులు కొనసాగుతుండగా, గురువారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

-రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



కథలాపూర్, మే 21(ప్రజాజ్యోతి): ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సంబంధిత అధికారులుకు ఆదేశించారు. కథలాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. కలికోట, అంబారిపేట,

# కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ వర్ధంతి



**చొప్పదండి, మే 21 (ప్రజాజ్యోతి):** భారతదేశ మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు ఆద్వర్యంలో గురువారం వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశంలో టెలికాం రంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకు రావడంతో పాటు, పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసి 18 సంవత్సరాలు దాటిన యువతకు ఓటు హక్కు కల్పించిన ఘనత వారిదేనన్నారు. భవిష్యత్తులో ఆయన ఆలోచనలను, ఆశయాలను భావి తరాలకు అందించేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, కౌన్సిలర్లు గుర్రం రాజేందర్ రెడ్డి,కనుమళ్ళ రాజశేఖర్, వడ్లూరి అనుష శ్యామ్ సుందర్, నాయకులు గుర్రం రమేష్ గౌడ్,కడారి శంకర్, మావురపు రాములు,ఉప సర్పంచ్ మరం శ్రీనివాస్(టోని), దూస కైలాసపతి,మహేషుని మల్లేశం,మార్కెట్ డైరెక్టర్ ఈర్ల స్వామి, ఎం డి చాంద్ పాషా, ఎం డి జహంగీర్, ఎం డి రజాక్, మారు తిరుపతి రెడ్డి,మహిళా నాయకురాలు చిలుముల స్వప్న, గుంటి స్వరూప,సోమిడి శ్రీనివాస్, కళ్యాణపు శ్రీనివాస్,గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యం మేరకు ఉపాధి హామీ పనులు చేయాలి

### – జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### – ఉపాధి హామీ పనులు, ధాన్యం కొనుగోలు కేంద్రంలో పరిశీలన



**తంగళ్ళపల్లి మే 21: (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ లక్ష్యం మేరకు ఉపాధి హామీ పనులు చేయించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఊర చెరువులో జల సంచాయ్ – జన్ భాగిదారి కింద ఉపాధి హామీ పనులు కొనసాగుతుండగా, గురువారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం మేరకు కూలీలకు ఉపాధి హామీ కింద ఉపాధి హామీ కల్పించాలని సూచించారు. ప్రతి రోజూ 150 మంది పనికి వచ్చేలా చూడాలని ఆదేశించారు. పని చేసే చోట నీడ సదుపాయం,తాగు నీరు,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని సూచించారు. నిరక్షరాస్య కూలీలు ఉల్లాస్ కింద చదువు నేర్చుకోవాలని పేర్కొన్నారు. రానున్న ఖరీఫ్ సీజన్లో రైతులు సన్న వడ్లు సాగు చేయాలని పిలుపు నిచ్చారు.

**కొనుగోలు కేంద్రంలో తనిఖీ**

తంగళ్ళపల్లి మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) కొనుగోలు కెంద్రాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తనిఖీ చేశారు. ఇప్పటి దాకా ధాన్యం ఎంత వచ్చింది ఎంత కొనుగోలు చేశారు ఎంత ఏ రైస్ మిల్లుకు తరలించారో ఆరా తీశారు. కొనుగోలు చేసిన ధాన్యం వెంట వెంటనే రైస్ మిల్లులు,గోదాములకు తరలించాలని,ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ,డీసీఎస్ఓ బుచ్చిబాబు,జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం,సహకార అధికారి రామకృష్ణ,సర్పంచ్ లక్ష్మీరాజం,ఎంపీడీఓ రమేష్,ఇంచార్జి తహసీల్దార్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## కన్నాల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అంగన్వాడీ, మాతృ కమిటీల ఉమ్మడి సమావేశం



**మంథని, మే 21 (ప్రజాజ్యోతి):** మంథని మండలం కన్నాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం అంగన్వాడీ, మాతృ కమిటీ సభ్యుల ఉమ్మడి అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. హరి ప్రసాద్ అధ్యక్షత వహించగా, కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల ఇన్ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాస్ పర్యవేక్షణలో ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడం, ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్యపై గ్రామంలో విస్తృత అవగాహన కల్పించడం వంటి పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాబోయే విద్యాసంవత్సరానికి పాఠశాలలో కొత్త అడ్మిషన్లను భారీగా పెంచడానికి అంగన్వాడీ, మాతృ కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న డిజిటల్ విద్య, వసతులు, మధ్యాహ్న భోజన పథకం ప్రాధాన్యతను ప్రతి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు వివరించాలని, పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు సమన్వయంతో పనిచేసి కన్నాల పాఠశాలను జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్, హెడ్మాస్టర్ హరి ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీ నిర్వాహకులు, మాతృ కమిటీ ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

**చొప్పదండి, మే 21 (ప్రజాజ్యోతి):** చొప్పదండి పట్టణం గుమ్లాపూర్ ఎక్స్ రోడ్ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. కరీంనగర్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా బైక్ పై వస్తున్న వెల్కటూర్ మండలం కిష్టన్రావుపేటకు చెందిన సప్ప తిరుపతి అనే వ్యక్తిని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. హెల్మెట్ ధరించినప్పటికీ ప్రాణాలు దక్కకపోవడం గమనార్హం. మృతుని బంధువులకు ం అందించామని, ఆర్టీసీ బస్సును, డ్రైవర్ను పోలీస్ స్టేషన్కు తరలించినట్లు ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని ఎస్ఐ పేర్కొన్నారు.



## వేములవాడ పరిధిలోని పలు రైస్ మిల్లులను తనిఖీ చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ,మే,21:ప్రజాజ్యోతి.** వేములవాడ మండలం పట్టణం కొనయ్యపల్లి రైస్ మిల్లు వేము లవాడ రూరల్ మండలం మర్రి పల్లి లోని ధాన్యం కొనుగోలు ప్ర క్రియ, మిల్లింగ్ సక్రమంగా జరు గుతుందో లేదో క్షేత్రస్థాయిలో పరి శీలించిన విప్ రైతులు పండించి న ప్రతి గింజను ప్రభుత్వం కొను గోలు చేస్తుందని,మిల్లర్లు నిబంధ నలు పాటించాలని స్పష్టం చేసిన విప్ రైస్ మిల్లర్లు ధాన్యం త్వరగా దిగుమతిచేసుకోవాలని,రైతును ఇబ్బంది పెట్టినా చర్యలు తప్పవ ని హెచ్చరికవరిధాన్యంకొనుగోలు వేగవంతంచేయాలనిఅధికారులకు ఆదేశాలు జారీ చేశాంరైతులు ఎలాంటి ఆందోళనచెంద వద్దురైతు లుపండించినచివరిగింజ వరకు కొనుగోలు చేస్తాంకొనుగోలు చేసిన ధాన్యాన్ని వెను వెంటనే రైస్మిల్లులకుతరలి ంచాలిరైతులకు అదనంగాలారీలువ్యాన్లుతెప్పిస్తున్నాంధాన్యంతరలించడానికిరైతులు ట్రాక్టర్లుకూడావినియోగించుకుంటున్నారు రైతులకు ఎలాంటి ఇబ్బంది తలె త్తకుండా ప్రభుత్వం పటిష్ట చర్య లుతీసుకుంటు ందిఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వ హించి రైతులకు ఇబ్బందులు లే కుండా చేస్తున్నాంరైస్ మిల్లులలో ధాన్యం దిగుబడి చేసు కొని మిగతా దానికోసం గో దాములలోఏర్పాటుచేస్తున్నాంజిల్లా కేంద్రంలోని ఆపరాల్ పా ర్కు గోదాం లో దిగుమతికి ఏర్పా టు చేస్తున్నాంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిరైతుల ప్రయోజనాలకుపెద్దపీటవేస్తున్నారు

## చొప్పదండి 13వ వార్డులో ముమ్మరంగా పెన్షన్ ఈ-కేవైసీ ప్రక్రియ



**చొప్పదండి, మే 21(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెన్షన్ లబ్ధిదారుల ఈ కేవైసీ ప్రక్రియ చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో గురువారం నిర్వహించారు. 13వ వార్డు కౌన్సిలర్ జిట్ట మంగ కుమార్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వార్డు పరిధిలోనే ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ప్రతిభ స్కూల్ , మరిమడ్ల వాడ ప్రాంతాలలో ఈ-కేవైసీ ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. కేంద్రాలకు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకున్నారు. సాంకేతిక ఇబ్బందులు రాకుండా వార్డు సిబ్బంది లబ్ధిదారులకు తగిన సహాయం అందిస్తూ ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ జిట్ట మంగ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నెల 16 నుండి జూన్ 15 వరకు ఈ-కేవైసీని తప్పనిసరి చేసిందని, వృద్ధులు , వికలాంగులు వేరే ప్రాంతాలకు వెళ్లి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే వార్డులోని ప్రతిభ స్కూల్, మరిమడ్ల వాడలలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు. జూన్ 15 లోపు వార్డులోని పెన్షన్ లబ్ధిదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ ఈ కేవైసీ ని నూటికి నూరు శాతం పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి కొమురయ్య , ఇమ్రాన్, మహిళలు, పెద్ద సంఖ్యలో పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ధాన్యం అన్ లోడింగ్ కోసం హమాలీల సంఖ్య పెంచాలి

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

## ధాన్యం కొనుగోలు ప్రక్రియపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే-21:(ప్రజాజ్యోతి )ధాన్యం అన్ లోడింగ్ చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని, హమాలీల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం సేకరణ, తూకం వేసిన బస్తాల తరలింపు, వాహనాలు, హమాలీల సంఖ్య పెంచడం, మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయడం, తదితర అంశాలపై గురువారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, వ్యవసాయ, తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ముఖ్యంగా ఇప్పటికే లారీలు, ట్రాక్టర్ల ద్వారా మిల్లులకు అపరెల్ పార్క్ కు తరలించిన వాహనాలు అన్ లోడ్ చేయడం వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎన్ని వాహనాలు మిల్లుల వద్ద ఉన్నాయో సంబంధిత అధికారులను ఆరా తీశారు. గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. వర్షాలు పడితే కొనుగోలు చేసిన ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

# మంథనిలో యాంటీ నార్కోటిక్స్ స్నిఫర్ డాగ్ తో పోలీసుల ఆకస్మిక తనిఖీలు



మంథని, మే 21 (ప్రజాజ్యోతి): మంథని పోలీస్ స్టేషన్ పరిధిలో పెద్దపల్లి నార్కోటిక్ బృందం, మంథని పోలీసులు సంయుక్తంగా యాంటీ నార్కోటిక్స్ స్నిఫర్ డాగ్ స్క్వాడ్ తో కలిసి గురువారం మంథనిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బస్టాండ్ పరిసర ప్రాంతాలు, పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టి బస్టాండ్ లో ప్రయాణికుల బ్యాగులను క్షుణ్ణంగా పరిశీలించారు. బైక్ పార్కింగ్ ప్రాంతాలు, ఆటో స్టాండ్లు, హోటళ్లు, పాన్ షాపులు, అనుమానాస్పద ప్రదేశాల్లో తనిఖీలు చేపట్టారు. ఎవరైనా గంజాయి, మత్తు పదార్థాలు విక్రయించినా, సేవించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మంథని ఎస్ఐ దేగ రమేష్ హెచ్చరించారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడడమే లక్ష్యంగా ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఎస్ఐ రమేష్ తెలిపారు.

# నిప్పులు చెరుగుతున్న భానుడు



వేములవాడ,మే.21:ప్రజాజ్యోతి. ఎండలు దంచి కొడుతున్నాయి. భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండటంతో వేములవాడ పట్టణాలతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. బుధవారం జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రతలు 46 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదవ్వడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మధ్యాహ్నం వేళ బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. ఎండ తీవ్రతకు రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఉదయం 10 గంటల నుంచే ఎండ ప్రభావం ఎక్కువగా ఉండటంతో ప్రధాన కూడళ్లు వెలవెలబోతున్నాయి. వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూలీ పనులు చేసుకునే వారు, ఇతర వృత్తి పనుల వారు ఎండ వేడికి తట్టుకోలేక నీరసించిపోతున్నారు. మధ్యాహ్నం వేళల్లో ప్రజలు ఇళ్లకే పరిమితం కావడంతో పట్టణాల్లో సందడి తగ్గింది. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు, జిల్లా అధికారులు హెచ్చరిస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అత్యవసర పనులు ఉంటే తప్ప బయటకు రావొద్దని సూచిస్తున్నారు. ఎండలో తిరిగేవారు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు కోరుతున్నారు. ఎండలోకి వెళ్లేటప్పుడు తప్పనిసరిగా టోపీ, సన్ గ్లాసెస్ ధరించాలి. దాహం వేయకపోయినా నిర్ణీత వ్యవధిలో మంచినీరు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. వదులుగా ఉండే కాటన్ దుస్తులను ధరించాలి. వడదెబ్బ లక్షణాలు అంటే తలనొప్పి, కళ్లు తిరగడం, అలసట వంటివి కనిపిస్తే వెంటనే సమీపంలోని వైద్యులను సంప్రదించాలి. ఎండవేడిమి నుంచి ఉపశమనం కోసం ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలి. ప్రజల ప్రాణ రక్షణే లక్ష్యంగా అధికారులు, వైద్యారోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు ఎండ తీవ్రత పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# వెంటనే ధాన్యం కొనుగోలు పూర్తి చెయ్యాలి

**ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం**

**రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు**

**తాలు తరుగు పేరుతో రైతులను దోచుకుంటే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదు**

**బిజెపి మండల అధ్యక్షులు ఎండపల్లి పరశురామ్**



బోయినిపల్లి,మే 21 (ప్రజా జ్యోతి): బోయినిపల్లి మండల శాఖ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కోరుతూ తహశీల్దార్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ మండల శాఖ అధ్యక్షులు పరశురామ్ ఎడపల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు వ్యవస్థ పూర్తిగా గాడితప్పిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పూర్తిగా విస్మరించిందని తీవ్రంగా విమర్శించారు. రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కల్లాల్లో పోసి నెల రోజులుగా ఎదురుచూస్తున్నా ఇప్పటికీ కొనుగోళ్లు పూర్తి కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. రైస్ మిల్లర్లు, దళారులు, అధికారులు, ప్రజాప్రతినిధులు కుమ్మక్కై రైతులను నిలువునా దోచుకుంటున్నారని ఆరోపించారు. "తాలు--తరుగు" పేరుతో ప్రతి క్వింటాకు 6 నుంచి 8 కిలోల వరకు అక్రమ కోతలు విధిస్తూ రైతుల రక్తాన్ని పీలుస్తున్నారని మండిపడ్డారు. చొప్పదండి ఎమ్మెల్యే "ఎక్కడా కోతలు లేవు" అంటూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని, కేవలం ప్రకటనలకే పరిమితమై రైతుల బాధలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. వెంటనే అధికారులు స్పందించి బోయినిపల్లి మండలంలోని ప్రతి రైతు వద్ద నుంచి ఎలాంటి తరుగు కోతలు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతులతో కలిసి భారీ ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహా చారి, మాజీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మెరుపుల గంగాధర్ గౌడ్, రాజేంద్రప్రసాద్ , యువమోర్చా మండల అధ్యక్షులు మిరియాల శరత్ చంద్రారెడ్డి , సీనియర్ నాయకులు కొంకటి హరీష్, చిలుముల రమేష్ , బూత్ అధ్యక్షులు ఎర్ర మధుకర్ , అనిల్, రజనీకాంత్, ప్రతాప్ , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు డ్రెస్సులు పంపిణీ చేసిన సర్పంచ్ మహేష్



ధర్మారం,మే21(ప్రజాజ్యోతి ):పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని కమ్మరిఖాన్ పేట గ్రామంలో గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు గ్రామ సర్పంచ్ ఇరుగురాల మహేష్ ప్రత్యేకంగా డ్రెస్సులు కుట్టించి పంపిణీ చేశారు. గ్రామ పరిశుభ్రత కోసం ప్రతిరోజూ కష్టపడుతున్న పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రజలు కూడా పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని కోరారు. కార్మికులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు గ్రామ పంచాయతీ కట్టుబడి ఉందన్నారు. డ్రెస్సులు అందుకున్న పారిశుధ్య కార్మికులు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధి మరియు పరిశుభ్రత కార్యక్రమాల్లో మరింత బాధ్యతతో పనిచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ప్రమోద్,పంచాయతీ కార్యదర్శి వీరగోని సంపత్,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు,పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నికి ఆహుతైన వరిపంటలు బోదిబో అంటున్న రైతన్న కష్టానికి మిగిలింది బూడిదే



ఇల్లంతకుంట,మే 21(ప్రజజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదం పలువురు రైతులను తీవ్ర నష్టంలోకి నెట్టింది.గ్రామానికి చెందిన కైరి పరుశురాం సాగు చేసిన సుమారు ఒక ఎకరం వరి పంట మంటల్లో పూర్తిగా దగ్ధమైంది.పక్కనే ఉన్న పొలం వైపు నుంచి వచ్చిన మంటలు వేగంగా వ్యాపించి పంటను కాల్చివేశాయి.అంతటితో ఆగకుండా పొలంలో ఉన్న చాటర్లు,బోరు మోటార్,విద్యుత్ వైర్లు కూడా అగ్నికి ఆహుతయ్యాయి.కైరి పరుశురాంతో పాటు చుట్టుపక్కల ఉన్న మరో ఐదుగురు రైతు కుటుంబాలు కూడా ఈ అగ్నిప్రమాదంతో నష్టపోయాయి.దారవేణి దేవయ్యకు చెందిన వరి కుప్ప వేసుకున్న గడ్డి పూర్తిగా కాలిపోగా,దారవేణి ఎల్లయ్యకు చెందిన రెండు వరి కుప్పల గడ్డాలు మంటల్లో దగ్ధమయ్యాయి. దారవేణి శ్రీనుకు చెందిన బోరు చాటర్లు,వోల్లాల మల్లయ్యకు చెందిన బోరు పైపులు కూడా కాలిపోయాయి.ఆరు నెలల పాటు కష్టపడి పండించిన పంటలు,కూడబెట్టుకున్న వ్యవసాయ సామగ్రి క్షణాల్లో బూడిద కావడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం స్పందించి నష్టాన్ని అంచనా వేసి బాధిత రైతులను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# ఇల్లందకుంటలో రాజీవ్ గాంధీ వర్ధంతి నిర్వహణ



ఇల్లందకుంట మే 21(ప్రజాజ్యోతి): ఇల్లందకుంట మండల కేంద్రంలో మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ ఆధునికీకరణలో రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సమాచార సాంకేతిక రంగం, టెలికాం రంగ అభివృద్ధికి ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశ ప్రగతికి దోహదపడ్డాయని పేర్కొన్నారు. యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించిన నాయకుడు రాజీవ్ గాంధీ అని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి ఆయన విశేష కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది శివకుమార్, వలసాని సుమన్, సర్పంచులు గుత్తికొండ రవికుమార్, మూషిక కుమార్, కోరుకండ్ల శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కళ్లెం సత్యనారాయణ రెడ్డి, ఎక్కేటి సంజీవరెడ్డి, గోలి రవికిరణ్, గొడిశాల పరమేశ్వర్, బొమ్మ శ్రీనివాస్, గూడెం ఓదెలు, ఆరే రమేష్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధాప్య మనస్తాపంతో రైతు బావిలో దూకి ఆత్మహత్య

ఇల్లందకుంట, మే 21(ప్రజాజ్యోతి): ఇల్లందకుంట గ్రామానికి చెందిన రైతు కందాల మల్లేష్ (70) వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో విషాదాన్ని నింపింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లేష్ ఈ నెల 15వ తేదీ నుంచి కనిపించకుండా పోవడంతో ఆయన భార్య కందాల పద్మ ఇల్లందకుంట పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో గురువారం ఉదయం గ్రామ శివారులోని ఓ వ్యవసాయ భూమిలో ఉన్న బావిలో మల్లేష్ మృతదేహం తేలియాడుతూ కనిపిం చింది. దీనిని గమనించిన భూమి యజమాని వెంటనే కుటుంబ సభ్యు లకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న భార్య పద్మ మృతదేహాన్ని తన భర్తదిగా గుర్తించారు. వృద్ధాప్యం కారణంగా తీవ్ర



మనస్తాపానికి గురై జీవితం మీద విరక్తి చెంది మల్లేష్ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని, ఆయన మరణంపై ఎవరిపైనా అనుమానం లేదని భార్య పోలీసులకు తెలిపింది. సమాచారం అందుకున్న ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రాజీవ్ గాంధీకి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

ముస్తాబాద్, మే 21 ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లా బాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధి, సాంకేతిక విప్లవం, యువతకు అవకాశాల కల్పనలో రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆధునిక భారత నిర్మాణానికి పునాది వేసిన మహానేతగా రాజీవ్ గాంధీ ఎప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోతారని తెలిపారు. దేశానికి ఆయన చేసిన సేవలను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## వేములవాడ పట్టణంలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలు



వేములవాడ, వే, 21: ప్రజాజ్యోతి వేములవాడపట్టణం లోకిరాణ ాపాన్, షాప్స్,బస్టాండ్ ,పరిసం ప్రాంతాల లోడ్రగ్స్ ,గం జాయి అక్రమరవణా విక్ర యాలను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ ఆదే శాల మేరకు ఈరోజు పోలీసు అధికారులు నార్కోటిక్ డాగ్సహాయంతోప్రత్యేకతనిఖీలు నిర్వహిం చి, అనుమానాస్పద వ్య క్తులు, వస్తువులు,బ్యాగులను క్షు ణ్ణంగా తనిఖీ చేసి ప్రజలకు అవ గాహన కల్పించారు. జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూ లనకు పోలీసులు నిరంతరం ప్ర త్యేక చర్యలు చేపడుతున్నారని, గంజాయి మత్తు పదార్థాల విక్ర యాలు, వినియో గంపై సమాచా రం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలనిసూచించారు. ప్రజల సహకారంతోనే మత్తు ప దార్థాల నిర్మూలన, భద్రతా చర్యలు మరింత సమర్థవంతంగా కొన సాగుతాయని అధికారులు పేర్కొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం



గంగాధర మే 21: (ప్రజా జ్యోతి): మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో గురువారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్ఎఆర్ఎస్– పొలాస శాస్త్రవేత్త స్వాతి, మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్ హాజరై, రైతులతో మాట్లాడి.. పలు వ్యవసాయ అంశాలపై శాస్త్రీయ సలహాలు అందించారు. యూరియా సమతుల్య వినియోగం, నాణ్యమైన వరి సన్న రకాల ఎంపిక, ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే సన్నరకాలను సాగు చేయాలని, యూరియా మోతాదుకు మించి వాడరాదు అని రైతులకు సూచించారు. అదే విధంగా వ్యవసాయ విస్తరణ అధికారి వి .సౌమ్య వ్యవసాయ శాఖ చేయు కార్యక్రమల గురించి మరియు యూరియా యాప్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కోరమండల్ అధికారి నరేష్, కొరమండల్ నుండి రైతులకు అందచేస్తున్న ఎరువుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి సర్పంచు దూలం కళ్యాణ్ కుమార్, నర్సింహంలపల్లి సర్పంచు ఆర్. రవి, సర్వరెడ్డిపల్లి సర్పంచు కే. తిరుపతి గౌడ్, ముప్పిడిపల్లి సర్పంచు సి. యచ్. సుధాకర్, ప్రజాప్రతినిధులు ,క్లస్టర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా తల్లులతో ప్రత్యేక సమావేశం




ముస్తాబాద్, మే 21 జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల బంధనకల్ గ్రా మంలో ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట కార్య క్రమాన్ని నిర్వహి ాం చారు. ఈ కార్యక్ర మం లో అంగన్వాడి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల తల్లులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశా రు .తల్లుల ందరహా ఉపాధి హామీ పనుల్లో నిమగ్నమై ఉండటంతో, అక్కడికే వెళ్లి వారితో సమా వేశమై ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని ఉపా ధ్యాయులు కోరారు. ప్రభుత్వ పాఠశాలల అభి వృద్ధికి, తద్వారా గ్రామ అభివృద్ధికి తల్లుల పాత్ర ఎంతో కీలకమని వివరించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్, వార్డు సభ్యులు వెంకటరెడ్డి , ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ , ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో ఎమ్మెల్యే కేవలం మాటలకే పరిమితం అయ్యారు...

**– బిజెపి మండల అధ్యక్షులు మోడీ రవీందర్**

**– ధాన్యం కొనుగోలుపై రెవెన్యూ అధికారులకు వినతి**



రామడుగు, మే 21 (ప్రజా జ్యోతి) ధాన్యం కొనుగోలులో ఎమ్మెల్యే కేవలం మాటలకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. బుధవారం రామడుగు మండలంలో కొనుగోలు విషయంపై రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు మోడీ రవీందర్ మాట్లాడుతూ రైతులు కల్లాలలో వడ్లు పోసి నెల రోజులు గడుస్తున్న ఇంకా వడ్లు సగానికి పైగా కొనుగోలు చేయలేదని, రైస్ మిల్లర్లు, దళారులు, అధికారులు మంత్రులు, ఎమ్మెల్యేలు అందరు కలిసి కుమ్మక్కయి రైతులను అరికోస పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న పది రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న అధికారులకు ఎందుకు చలనం రావడంలేదో అని ప్రశ్నించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేము ఒక్కకిలో కూడా కోత విధించడం లేదని చెప్పిన ఎమ్మెల్యే కేవలం మాటలకే పరిమితమయ్యారని అన్నారు. వెంటనే దీనిపై అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని లేని పక్షంలో రైతులతో కలిసి భారీ ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బండ తిరుపతిరెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, దళిత మూర్చ మండల అధ్యక్షులు జితేందర్, యువ మోర్చా మండల అధ్యక్షులు రాజకుమార్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి కుమార్, నాయకులు పాల్గొన్నారు.

## రాచర్ల గొల్లపల్లి లో ఘనంగా రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలు



ఎల్లారెడ్డిపేట మే 21 ప్రజా జ్యోతి ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లిలో గురువారం రోజు ఉదయం బస్టాండ్ ఆవరణలో రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలు నిర్వహించి నేతకు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు . అధ్యక్షుడు ఎస్కే సాహెబ్ మాట్లాడుతూ భారతదేశాన్ని సాంకేతిక రంగంలో ఆధునిక ఆయుధాలతో తయారీలో భారతదేశాన్ని ప్రపంచంలోనే ముందు ఉంచాడు . ఈరోజును ఉగ్రవాద వ్యతిరేక దినంగా కూడా జరుపుకుంటారని మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కే సాహెబ్ ,జిల్లా ఉపాధ్యక్షుడు దత్తాత్రేగౌడ్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వంగా గిరిధర్ రెడ్డి, జనార్ధన చారి, రాజిరెడ్డి, చల్లా పద్మారెడ్డి ,దాసరి శ్రీనివాస్, అంది బాబయ్య దేవరాజ్ సాయికుమార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులను నిలువునా దోచుకుంటున్న "బ్రోకర్" కాంగ్రెస్..?

**మిల్లర్లతో కుమ్మక్కై ఏ–గ్రేడ్ ధాన్యాన్ని బి–గ్రేడ్‌గా మార్చి దోపిడి: బీజేపీ ఆరోపణ**



ఇల్లందకుంట, మే 21(ప్రజాజ్యోతి):మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నెల రోజులుగా రైతులు నరకయాతన అనుభవిస్తున్నారని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న జాప్యాలు, 'తాలు', 'తరుగు', 'బి–కేటగిరి' పేరుతో సాగుతున్న దోపిడీని అరికట్టాలని కోరుతూ బీజేపీ నాయకులు ఇల్లందకుంట తహసీల్దార్ భాస్కర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా అత్యంత నాణ్యమైన ధాన్యాన్ని సైతం కావాలనే "బి–కేటగిరి" కింద నమోదు చేసి క్వింటాలుకు రూ. 20 వం–కు తక్కువ ధర చెల్లిస్తున్నారని ఆరోపించారు. దీంతో రైతులకు రావాల్సిన సొమ్మును మిల్లర్లు లక్షల రూపాయల్లో దోచుకుంటున్నారని పేర్కొన్నారు. అధికారులు ప్రేక్షకపాత్ర వహించకుండా నాణ్యమైన ధాన్యానికి పూర్తి మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో వేసిన కాటా చిట్టి ప్రకారమే రైతులకు పూర్తి చెల్లింపులు జరగాలని, రైస్‌మిల్లర్లు 'తాలు', 'తరుగు' పేరుతో అదనంగా కిలోలు తగ్గించడం ఆపాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్లు లేవని, వర్షసూచనలు ఉన్న నేపథ్యంలో ధాన్యం తడిసి రంగు మారకుండా రైతులకు తక్షణమే టార్పాలిన్లు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అలాగే ధాన్యం రవాణా వేగవంతం చేసి, అదనపు లారీలను ఏర్పాటు చేసి వచ్చే రెండు మూడు రోజుల్లో ధాన్యాన్ని పూర్తిగా మిల్లులకు తరలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే స్పందించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు న్యాయం చేయాలని, లేదంటే రైతుల పక్షాన పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని బీజేపీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గుత్తికొండ రాంబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల రమేష్, కంకణాల రవీందర్ రెడ్డి, ఇంగ్లే ప్రభాకర్, సర్పంచ్‌లు తోడేటి శ్రీనివాస్, రేణికుంట్ల కుమార్, రామంచ సంపత్, సప్పి రాజేష్, ఎండీ షఫీ, రావుల విజయ్ బాబు, సామ కర్ణాకర్ రెడ్డి, చింతల ఐలయ్య, గుడికందుల పావని, కొక్కుల దేవేందర్, జిల్లెల్ల శ్రీపాల్ రెడ్డి, దేవునూరి లచ్చన్న, మద్దూరి మల్లేష్, ఇంగ్లే రమేష్, ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, మేకల మురళి తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ రావు పేట మార్కెట్ యార్డు ఎవరిది....?

**– గుండి రైతులు అడుగుతున్న ప్రశ్న**

**– మార్కెట్ వద్ద గుండి గోపాలరావుపేట్ రైతుల మధ్య గొడవ**

**– పట్టించుకోని అధికారులు, మార్కెట్ కమిటీ పాలకవర్గాలు**

రామడుగు,మే 21 (ప్రజా జ్యోతి) గోపాల్రావుపేట గ్రామంలో ఉన్న మార్కెట్ యార్డు కేవలం ఆ గ్రామ రైతులకే వర్తిస్తుందా అని ఇప్పుడు గుండి గ్రామ రైతులు ప్రశ్నిస్తున్నారు. వివరాల్లోకి వెళితే..... రామడుగు మండలంలోని గోపాలరావు పేట గ్రామంలో ఉన్న మార్కెట్ యార్డు రైతులు తమ ధాన్యం రాశులను పోసి విక్రయించుకోవడానికి వీలుగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా సోమవారం గుండి గ్రామంలోని తూకం వేసిన ధాన్యం బస్తాలను సంబంధిత అధికారి గోపాలరావు పేట మార్కెట్ యార్డుకు తీసుకురండి అని ఆ రైతులకు తెలపగా హుటాహుటిన సంబంధిత రైతులు 320 బస్తాలను డీసీఎం వ్యాన్ లో అక్కడికి తీసుకెళ్లారు. దీంతో అక్కడున్న కొంతమంది రైతులు,రాజకీయ నాయకులు నీ మాకడి ఆటోలో కేవలం గోపాల్ రావు పేట గ్రామానికి చెందిన దాన్యం రాశులనే దించాలి తప్ప వేరే గ్రామానికి చెందిన ధాన్యం బస్తాలను దించరాదు అని హుకుం జారీ చేయగా సంబంధిత రైతులు ఏం చేయాలో తెలియక మరల మంగళవారం వ్యాన్ వద్దకు వచ్చి బస్తాలను దించే క్రమంలో అక్కడున్న కొందరు వ్యక్తులు మా గ్రామ ధాన్యం అయిపోయాక మీ గ్రామానికి సంబంధించిన ధాన్యాన్ని తీసుకురావాలని తెలుపగా ఆగ్రహించిన గుండి గ్రామ గ్రామ రైతులు అక్కడున్న వ్యక్తులతో వాగ్వాదానికి దిగారు. అసలు గోపాల్రావుపేట గ్రామ మార్కెట్ యార్డు ఈ గ్రామానికి సంబంధించిందేనా మమ్ములను వద్దు అనడానికి మీరు ఎవరని ప్రశ్నించగా కొద్దిసేపు గొడవ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో గుండి గ్రామ రైతులు మార్కెట్ యార్డ్ పాలకవర్గానికి ఫోన్ చేసి సమస్య తెలుపగా సమస్య పరిష్కరించకుండా చిన్నగా జారుకున్నారని ఆ రైతులు తెలిపారు. అలాగే గంటసేపు గొడవ వాతావరణం నెలకొన్న కూడా సంబంధిత అధికారులు సైతం అటువైపు కన్నెత్తి చూడకపోవడం విశేషం... మరి ఇప్పటికైనా రైతుల బాధను అర్థం చేసుకొని భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఉండాలని గుండి గ్రామ రైతులు వేడుకుంటున్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి



కరీంనగర్ టౌన్, మే 21 (ప్రజాజ్యోతి ) మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని గురువారం కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న డైరెక్టర్లు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. డీసీసీ ఆదేశాల మేరకు, అలాగే కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెలిచాల రాజేందర్ రావు సూచనల ప్రకారం మార్కెట్ కమిటీ డైరెక్టర్లతో కలిసి చైర్మన్ ఆకుల నరసన్న ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆకుల నరసన్న మాట్లాడుతూ దేశ యువతకు సాంకేతికతను పరిచయం చేయడంలో, కంప్యూటర్ విప్లవం.. టెలికమ్యూనికేషన్ రంగ అభివృద్ధిలో రాజీవ్ గాంధీ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. సమాచార సాంకేతిక రంగానికి బలమైన పునాదులు వేసిన ఘనత రాజీవ్ గాంధీదేనని కొనియాడారు. అలాగే దేశం కోసం తమ ప్రాణాలను అర్పించిన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ, రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ మార్కెట్ యార్డుకు వరిధాన్యం, మక్కజొన్న పంటలను తీసుకువచ్చిన రైతులకు మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న ఆధ్వర్యంలో చల్లటి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు" కార్యక్రమానికి రైతుల స్పందన



ధర్మారం,మే21(ప్రజాజ్యోతి ):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో "రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని గురువారం ధర్మారం మండలం చామనపల్లి గ్రామంలో నిర్వహించారు.రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, శాస్త్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యంగా అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడులు,మంచి లాభాలు పొందాలంటే శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. ముఖ్యంగా యూరియా,రసాయన ఎరువుల అధిక వినియోగాన్ని తగ్గించి సేంద్రియ సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పంటల వైవిధ్యీకరణ ద్వారా భూమి సారాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. మార్కెట్‌లో గిరాకీ ఉన్న వరి రకాలను సాగు చేయడం ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు. తెలంగాణ సోనా, కునారం వరి-2 (ఖచీవీ-1638),సిద్ధి (ఔ+హా-44), హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్ వంటి విశ్వవిద్యాలయం సిఫారసు చేసిన రకాలనే సాగు చేయాలని రైతులకు సూచించారు. అలాగే భూసార పరీక్షలు నిర్వహించుకోవడం, మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడకపోవడం ద్వారా భూమి నాణ్యతను కాపాడుకోవచ్చని వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన పంట రకాలను సాగు చేస్తే రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ కూడా సకాలంలో లభిస్తుందని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగు వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలపై కూడా రైతులకు అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ రేవతి నాగరాజు మాట్లాడుతూ రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతుల వైపు మళ్లాలని, భూసారాన్ని కాపాడే విధంగా వ్యవసాయం చేయాలని సూచించారు. రైతుల కోసం ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు,వ్యవసాయ అధికారులు,గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేంద్ర, ఆదర్శ రైతులు, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం శాస్త్రవేత్తలు రైతులతో ముఖాముఖి సమావేశమై పంటల సాగు, ఎరువుల వినియోగం, పురుగుల నివారణపై రైతుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు.

# అనుమతి లేని ప్రైవేట్ విద్యాసంస్థలను మూసివేయాలి

- ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్






కరీంనగర్ ఎడ్యుకేషన్,మే 21(ప్రజాజ్యోతి) అనుమతి లేకుండా నడుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను వెంటనే మూసివేయాలని, అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కరీంనగర్ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీఈవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం ఏడి మాధవి గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ, కరీంనగర్ పట్టణంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా అనేక ప్రైవేట్ పాఠశాలలు ప్రారంభమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులపై భారీ ఫీజుల భారం మోపుతున్నాయని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేసి అక్రమ ఫీజు వసూళ్లను అరికట్టాలని కోరారు. ప్రతి విద్యార్థికి అందుబాటులో నాణ్యమైన విద్యను అందించే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అనుమతి లేకుండా నడుస్తున్న పాఠశాలలు విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నాయని పేర్కొన్నారు. విద్యా ప్రమాణాలు పాటించని సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒకే పాఠశాల అనుమతిని ఆధారంగా చేసుకుని అదే రిజిస్ట్రేషన్ పేరుతో పలు బ్రాంచీలు నిర్వహిస్తున్న పరిస్థితి కరీంనగర్‌లో నెలకొన్నదని, అలాంటి బ్రాంచీలను తక్షణమే మూసివేయాలని కోరారు. "కరికులం", "ఒలింపియాడ్", "వరల్డ్", "ఎక్స్‌ప్లోర్", "యూనివర్సల్" వంటి పేర్లను నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు ఉపయోగిస్తున్నాయని, వాటిని వెంటనే తొలగించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్పొరేట్ విద్యను నియంత్రిస్తామని చెప్పినా, ప్రస్తుతం ప్రైవేట్ కార్పొరేట్ విద్యా వ్యవస్థను ప్రోత్సహిస్తున్న పరిస్థితి కనిపిస్తోందని విమర్శించారు. ఇప్పటికే అనేక అక్రమ విద్యాసంస్థలు ప్రారంభమవుతు న్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అనుమతులేని పాఠశాలలను గుర్తించి వెంటనే మూసివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వినయ్, సహాయ కార్యదర్శి బొగేశ్వర్, జిల్లా కమిటీ సభ్యులు రోహిత్, సందేశ్, సన్నీ, రాకేష్, మానస, నాయకులు మనోజ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ జండా పండగ జిల్లా ఇన్చార్జిగా మాజీదు నియామకం

ఎల్లారెడ్డిపేట మే 21( ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన మాజీ సీనియర్ జర్నలిస్టు మాజీదును తెలంగాణ రక్షణ సేన సమితి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జెండా పండుగ కొరకు జిల్లా ఇన్చార్జిలను నియమించింది. ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన మాజీదును జిల్లా అధ్యక్షుడిగా కమిటీలో నియామకం చేశారు . ఈ సందర్భంగా మాజీదు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సేన అధ్యక్షురాలకు కవితక్కకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి శంకరపట్నంలో,



శంకరపట్నం,మే 21 (ప్రజా జ్యోతి) కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోభారత మాజీ ప్రధాని, భారతరత్న శ్రీ రాజీవ్ గాంధీ 35 వ వర్ధంతి దేశవ్యాప్తంగా ఘనంగా జరిగింది. శంకరపట్నంలో మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల లు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. భారతదేశ నిర్మాత రాజీవ్ గాంధీ. కంప్యూటర్, టెలికాం విప్లవానికి నాంది పలికారు. పంచాయతీరాజ్ వ్యవస్థ, 18 ఏళ్లకే ఓటు హక్కు ఆయన దేశానికి ఇచ్చిన గొప్ప వరం అని స్థానిక నాయకులు కొనియాడారు మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండారి తిరుపతి మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ సర్పంచులు ఉప సర్పంచులు గొట్టే మధు దండు రాజేష గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విలా సాగర్ లో నిబంధనలకు విరుద్ధంగా మట్టి అక్రమ రవాణా

**చోద్యం చూస్తూ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న అధికారులు**

**మట్టి అక్రమ రవాణా కు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి**



బోయినిపల్లి,మే 21 (ప్రజా జ్యోతి): బోయినిపల్లి మండలం లోని విలాసాగర్ ఊర చెరువులో మట్టి రవాణాకు సంబంధించి పర్మిషన్ తీసుకొని అక్రమంగా పరిమితికి మించి మట్టి ని తీస్తూ నిబంధనల ను విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గురిజాల శ్రీధర్ తెలిపారు. అధికారులు అక్రమ మట్టి రవాణా ముఠా కు సహకరిస్తున్నారు అధికారులపై ముఠా పై చర్యలు తీసుకోవాలని తెలిపారు. చెరువులో మట్టి తీయటం వల్ల పర్యావరణ సమతుల్యత తీవ్రంగా దెబ్బతింటుందని అన్నారు. తక్షణమే విలాసాగర్ గ్రామ ప్రజలు అక్రమ రవాణా కు అడ్డుకట్ట వేసే విధంగా అడ్డు కావాలని పిల పునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ డిజిటల్ సభ్యత్వం బాన్సువాడ ఇన్చార్జిగా తోట ఆగయ్య....




ఎల్లారెడ్డిపేటమే21(ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆ గయ్యను బిఆర్ఎస్ అది నేత కల్వకుంట్ల తారక రామారావు కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియో జకవర్గ డిజిటల్ సభ్య త్వ నమోదు కార్యక్రమానికి ఇన్చార్జిగా తోట ఆగయ్యను నియమించారు 119 నియోజకవర్గాల ఇన్చార్జిల పేర్లు ప్రకటించారు ఇందులో బాన్స్వాడ నియోజకవర్గం ఇన్చార్జిగా ఆగయ్యను నియమించారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



గంభీరావుపేట మే 21 (ప్రజా జ్యోతి) రాజీవ్ గాంధీ వర్ధంతి పురస్కరించుకొని గంభీరావుపేట మండల కేంద్రంలో తెలంగాణ స్థూపం వద్ద గురువారం రోజున మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. వర్ధంతి వేడుకలు పురస్కరించుకొని పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫర్ష హనుమాన్లు, అక్క పెల్లి రాజనర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కోటిలింగం, రాజనర్సు, ఎడబోయిన ప్రభాకర్, అజాన్ ,మాజీ సర్పంచ్ అక్క పల్లి బాలయ్య, కూరెల్లి రామచంద్ర రెడ్డి, మల్యాల రాజ్వీర్ ,కొత్తపెల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్, లక్కం నాంపల్లి ,గుడికాడి కుమార్, నిశాంత్, నుస్రత్, టేకుమల్ల ప్రవీణ్, లచ్చయ్య, తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన



కొడిమ్యాల,మే21,(ప్రజాజ్యోతి): మండలం నాచుపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనుల ప్రదేశాన్ని డీఆర్‌డీఓ రఘువరన్, ఎంపీడీవో స్వరూప గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి తీవ్ర ఎండల నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం కొడిమ్యాల గ్రామంలోని నర్సరీని పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీవో సతీష్, టీఏ, పంచాయతీ కార్యదర్శి శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు చెల్మెడ పరామర్శ



కథలాపూర్, మే 21(ప్రజాజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పలు కుటుంబాలను బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చెల్మెడ లక్ష్మి నరసింహారావు పరామర్శించారు. తాండ్రియాలకు చెందిన ధ్యావనవేణి రఘుపతి రావు తండ్రి రామారావు, కలికోటకు చెందిన దేవరాజం, పంది బోడయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాలను గురువారం పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి వెంట నాయకులు మామిడిపల్లి రవి, మాజీ వైస్ ఎంపీపీ గండ్ర కిరణ్ రావు, గ్రామశాఖ అధ్యక్షుడు సంజీవ్, సర్పంచు రామెల్ల రమేష్, నాయకులు గంగం గంగారెడ్డి, భూమా గంగారాం, మహేష్, రాజేష్, జలంధర్, మహేందర్, గంగాధర్, తిరుపతి రావు, ప్రశాంత్, అజేయ్, బొమ్మ రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలు



కరీంనగర్ కలెక్టరేట్ ,మే 21 (ప్రజాజ్యోతి ) మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35వ వర్ధంతిని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంతో పాటు నగరంలోని పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రాజీవ్ గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, 18 సంవత్సరాలకే యువతకు ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీ గారిదేనని అన్నారు. దేశంలో సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టి భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలపడానికి ఆయన చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుతం భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతున్నదంటే అది రాజీవ్ గాంధీ తీసుకువచ్చిన టెక్నాలజీ విప్లవం వల్లేనని అన్నారు. కంప్యూటర్లు, సెల్‌ఫోన్లు, ప్రస్తుతం వినియోగంలో ఉన్న ఏఐ వంటి సాంకేతికతలకు రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయాలే పునాది అని తెలిపారు. యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి రాజకీయాల్లో యువత భాగస్వామ్యాన్ని పెంచారని గుర్తుచేశారు. అనంతరం నగరంలోని పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్ఖానా గడ్డ వృద్ధులు, వికలాంగుల ఆశ్రమంలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులో రైతులు, కార్మికులకు మజ్జిగ పంపిణీ చేశారు. నేతబజార్ మార్కెట్ వద్ద కార్పొరేటర్ కళ్లేపెల్లి శారద బాలరాజు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించి పండ్లు పంపిణీ చేశారు. అలాగే రాజీవ్ చౌక్ వద్ద మార్క రాజా గౌడ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయగా, హౌసింగ్ బోర్డు వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలో కపిల్ మాధవ్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్ద బదరున్నిసా, ఎం.డి. పాషా ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కర్ర రాజశేఖర్, మడుపు మోహన్, గంటకల్యాణి శ్రీనివాస్, కాంతాల జగన్ రెడ్డి, వరాల నరసింగం, చాడగొండ బుచ్చిరెడ్డి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మాచర్ల ప్రసాద్, వంగల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



# కులగణనపై సుప్రీంకోర్టు తీర్పు చరిత్రాత్మకం



వేములవాడ,మే,21:ప్రజాజ్యోతి. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రతిష్మాత్మకంగా చేపట్టుచున్న జనగణనలో కులగణన అవసరం లేదని,కులాల లెక్కలపై ప్రభుత్వం వద్ద ఇప్పటికే పుష్కలమైన సమాచారం ఉందని ,కాబట్టి మరో సారి కులగణన అవసరం లేదని గత ఏడాది సెప్టెంబర్ 3న సుప్రీం కోర్టులో ప్రజాప్రయోజన వాజ్యం(పిల్)ను గుమ్ముల సుధాకర్ పిటిషన్ దాఖలు చేయడం జరిగిందని,అత్యున్నత న్యాయస్థానం పిటిషన్ను పరిశీలించి దేశంలో జనగణనతో పాటు కుల గణన చేపట్టాల్సిందేనని తేల్చి చెప్పడం పట్ల బీసీ సాధికారిత సంఘం తెలంగాణ జిల్లాల ఇంచార్జీ పొలాస నరేందర్ సుప్రీం కోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తూ హర్షం ప్రకటించారు. 1986 లో బిందేశ్వరీ ప్రసాద్ మండల్ కమీషన్ నివేదిక ఆధారంగా నాటి మాజీ ప్రధాని వీ.పి.సింగ్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో జారీ చేయగా బీసీ వ్యతిరేకులు సుప్రీం కోర్టుకు వెళ్లి 1993 వరకు జీవో అమలుకాకుండా అడ్డుకున్నారని,అలాగే కేసీఆర్ సర్కార్ 2018 లో స్థానిక ఎన్నికల్లో బీసీలకు కల్పించిన రిజర్వేషన్లను మరియు రేవంత్ రెడ్డి సర్కార్ జీవో 9 తో స్థానిక ఎన్నికల్లో బీసీలకు కల్పించిన 42శాతం రిజర్వేషన్ లను బి సి వ్యతిరేకులు కోర్ట్ కు పోయి అడ్డుకున్నారు దేశం లో జరుగుచున్న జనఘణను లో కుల గణన జరగకుండా అడ్డు కుంటే బి సి ల యొక్క అగ్రహం కు గురి అవుతారు అన్నారు

# వరి, మొక్కజొన్న కొనుగోళ్లలో జాప్యంపై బీజేపీ ఆందోళన

### -యుద్ధ ప్రాతిపదికన కొనుగోళ్లు వేగవంతం చేయాలని తహసిల్దార్‌కు వినతి



రాయికల్, మే 21 (ప్రజా జ్యోతి) రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు సమస్యలపై భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు గురువారం రాయికల్ మండల మరియు పట్టణ బీజేపీ శాఖల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయికల్ మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న తీవ్ర జాప్యం, మౌలిక వసతుల కొరత, తరుగు పేరుతో క్వింటాల్‌కు 8 కిలోల వరకు ధాన్యం కటింగ్ చేస్తున్నారని ఆరోపిస్తూ ప్రభుత్వంపై మండిపడ్డారు . ఈ కార్యక్రమంలో రాయికల్ మండల బీజేపీ అధ్యక్షుడు ఆకు ల మహేష్, పట్టణ అధ్యక్షుడు కుర్మ మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శులు కూనారపు భూమేష్, బన్న సంజీవ్, సాయిరాజ్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు వట్టిమల్ల శ్రీనివాస్, అల్లే నరసయ్య, సింగని సతీష్, కార్యదర్శి నల్ల శేఖర్, సర్పంచ్ వాకిటి గంగారెడ్డి, కౌన్సిలర్ పుర్రె శ్రీధర్, తోపరపు ప్రశాంతి సురేష్, సుమన్, నాయకులు బోడుగం శ్రీకాంత్, కనికరపు రాజేష్, బీమలింగం, ఆర్మూర్ నరేందర్, గోపాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# 48 గంటల్లో చోరీ కేసు ఛేదన

**– మైనర్ నిందితుడిని పట్టుకున్న కోరుట్ల పోలీసులు**

**– రూ.1.65 లక్షల యమహా ఎంటీ–15 బైక్, రూ.1.80 లక్షల నగదు, సెల్‌ఫోన్ స్వాధీనం**

**కోరుట్ల, మే 21 ప్రజాజ్యోతి** కోరుట్ల పట్టణంలో జరిగిన భారీ చోరీ కేసును పోలీసులు కేవలం 48 గంటల్లోనే ఛేదించి మైనర్ నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయాన్ని గురువారం కోరుట్ల సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ కె. లక్ష్మీనారాయణ వెల్లడించారు. మాదాపూర్‌కు చెందిన తమ్మిశెట్టి శ్రీను ఈ నెల 17న తన కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామమైన ప్రకాశం జిల్లాకు పెళ్లి కార్యక్రమానికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళాలు పగులగొట్టి ఉన్నాయని గుర్తించారు. ఇంట్లోని బీరువాలో దాచిపెట్టిన రూ. 4 లక్షల నగదు, రూ. 20 వేల విలువైన సెల్‌ఫోన్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించి వెళ్లినట్లు తెలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీఐ కె. లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కోరుట్ల ఎస్సై ఎం. చిరంజీవి, ఇద్దరు కానిస్టేబుళ్లతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దాదాపు 48 గంటల పాటు నిరంతరంగా శ్రమించి నాగర్‌కర్నూల్‌కు చెందిన మైనర్ బాలుడిని గుర్తించి పట్టుకున్నారు.

**– బైక్ కోసం దొంగతనం**



దర్యాప్తులో నిందితుడు గతంలో తమ్మిశెట్టి శ్రీను వద్ద పనిచేసిన వ్యక్తిగా తేలింది. తన స్నేహితుడు ఇటీవల కొత్త బైక్ కొనుగోలు చేయడంతో తాను కూడా బైక్ కొనాలని భావించి, జల్సాల కోసం ఈ చోరీకి పాల్పడినట్లు విచారణలో ఒప్పుకున్నాడు. దొంగిలించిన డబ్బుతో కొనుగోలు చేసిన రూ. 1,65,000 విలువైన యమహా ఎంటీ–15 బైక్, రూ. 1,80,000 నగదు, రూ. 20 వేల విలువైన సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరు పరిచి జైలుకు తరలించారు.

**– పోలీసులకు డీఎస్పీ అభినందనలు**

ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన పురుషోత్తం, గట్టు శ్రీనులను డీఎస్పీ రాములు నగదు బహుమతితో అభినందించారు. అలాగే కేసు దర్యాప్తులో కీలక పాత్ర పోషించిన సీఐ లక్ష్మీనారాయణ, ఎస్సై చిరంజీవిలను ప్రత్యేకంగా ప్రశంసించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**భీమారం మే 21 ప్రజా జ్యోతి** మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. భీమారం మండలం కమ్మరిపేట గ్రామానికి చెందిన వన్నెల అజిత్ గౌడ్ (25) ఈ నెల 19వ తేదీ రాత్రి తన బంధువుల గ్రామమైన పోతారం వెళ్లి తిరిగి వస్తుండగా దేశాయిపేట గ్రామ శివారులో ప్రమాదానికి గురయ్యాడు. అతను ప్రయాణిస్తున్న పల్సర్ బైక్ అదుపుతప్పి రోడ్డుపక్కనున్న మక్క చేనులో పడిపోవడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. కుటుంబ సభ్యులు వెంటనే హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి రెండు నెలల క్రితమే వివాహం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తండ్రి దశరథ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు



కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మేడిపల్లి ఎస్సై ఎం. శ్రీధర్ రెడ్డి వెల్లడించారు.

## చోరీ కేసును 48 గంటల్లో ఛేదించిన కోరుట్ల పోలీసులు

### –మైనర్ నిందితుడి నుంచి బైక్, నగదు, సెల్ ఫోన్ స్వాధీనం:



**(ప్రజా జ్యోతి, కోరుట్ల రూరల్, మే 21)** కోరుట్ల మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన తమ్మిశెట్టి శ్రీను గత కొన్ని ఏళ్లుగా మాదాపూర్ గ్రామంలో నివసిస్తున్నాడు తన కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామమైన ప్రకాశం జిల్లాకు పెళ్లి కార్యక్రమానికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో దాచిపెట్టిన రూ. 4 లక్షల నగదు మరియు రూ. 20 వేల విలువైన సెల్ ఫోన్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేయగా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన సీఐ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఎస్సై ఎం. చిరంజీవి మరియు ఇద్దరు కానిస్టేబుళ్లతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. బృందం సుమారు 48 గంటల పాటు నిర్విరామంగా శ్రమించి నాగర్‌కర్నూల్‌కు చెందిన మైనర్ నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. దర్యాప్తులో నిందితుడు గతంలో ఫిర్యాదుదారు తమ్మిశెట్టి శ్రీను వద్ద పనిచేసిన వ్యక్తిగా గుర్తించినట్లు వెల్లడించారు. తన స్నేహితుడు ఇటీవల బైక్ కొనుగోలు చేయడంతో తాను కూడా బైక్ కొనాలని భావించి జల్సాల కోసం ఈ చోరీకి పాల్పడినట్లు నిందితుడు అంగీకరించినట్లు పేర్కొన్నారు. నిందితుడి నుంచి దొంగిలించిన నగదుతో కొనుగోలు చేసిన రూ. 1,65,000 విలువైన యమహా ఎం.టి–15 ద్విచక్ర వాహనం, రూ. 1,80,000 నగదు మరియు రూ. 20 వేల విలువైన సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం నిందితుడిని జువెనైల్ హోంకు తరలించినట్లు చెప్పారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన పురుషోత్తం, గట్టు శ్రీను లను డీఎస్పీ రాములు నగదు బహుమతితో అభినందించగా, కేసు దర్యాప్తులో కృషి చేసిన సీఐ లక్ష్మీనారాయణ మరియు ఎస్సై చిరంజీవిని ప్రశంసించారు.

## ప్రభుత్వ బడుల్లోనే పిల్లలను చేర్పించాలి

**సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు పుణుగోటి కృష్ణారావు**




**కొడిమ్యాల, మే 21, (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ బడుల్లోనే పిల్లలను చేర్పించాలని సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు పుణుగోటి కృష్ణారావు అన్నారు. గురువారం మండలం హిమ్మత్‌రావుపేట గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పనిస్థలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామంలోని విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం అందిస్తున్నదని, వచ్చే విద్యాసంవత్సరం నుంచి అల్పాహారం కూడా అందించనున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ కూలీలు ఉదయం 6 గంటలకే పనులకు హాజరై 11 గంటలలోపు పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. పశువుల షెడ్లు, ఇంకుడు గుంతలు, కందకాల పనులు అవసరమైన వారు గ్రామపంచాయతీలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అనంతరం కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అనసూర్య, కార్యదర్శి భార్గవి, ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిలాదేవి, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



**కథలాపూర్, మే 21(ప్రజాజ్యోతి):** కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధి, సాంకేతిక రంగ పురోగతికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను గుర్తు చేశారు. యువతకు ఓటు హక్కు, నవోదయ విద్యాలయాలు, ఇగ్నో వంటి విద్యా సంస్కరణలను ఆయన ముందుచూపుగా అభివర్ణించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాయితీ నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు న్యావానంది శేఖర్, సర్పంచులు రాజాగంగారం, చెట్పల్లి ప్రసాద్, పిడుగు తిరుపతి రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా బందెల రాజశేఖర్ నియామకం పట్ల హర్షం.




**కాల్వశ్రీరాంపూర్ మే 21 ప్రజా జ్యోతి** కాల్వశ్రీరాంపూర్ మండలంలోని చిన్న రాతుపల్లి గ్రామానికి చెందిన .బందెల రాజశేఖర్ పెద్దపల్లి జిల్లాలో తెలుగు ప్రభ దినపత్రికలో స్టాఫ్ రిపోర్టర్గా పనిచేస్తున్నాడు. ఇటీవల అనుమకొండలో జరిగిన జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యారు. ఈయన ఎంపిక పట్ల .ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ వర్కింగ్ అసోసియేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గశీ మల్లేష్. నాయకులు బందెల శ్రీనివా సు లు. హర్షం వ్యక్తం చేశారు.

# పొలాల్లో అకస్మాత్తుగా మంటలు

**భారీ ప్రమాదం నుండి తప్పించిన సర్పంచ్ ఎలుక ఆంజనేయులు**



**తిమ్మాపూర్ మే 21 ( ప్రజాజ్యోతి ) :-** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామ పరిధిలోని రైతుల పొలాల్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగినట్లు సమాచారం అందగానే, గ్రామ సర్పంచ్ ఎలుక ఆంజనేయులు వెంటనే అప్రమత్తమై ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. తక్షణమే ఫైర్ ఇంజన్ సంఘటనా స్థలానికి చేరుకొని, మంటలు మరింత వ్యాపించకుండా అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో రైతులకు మరింత పెద్ద నష్టం కలగకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. గ్రామ ప్రజలు కూడా సహకరించి మంటలను అదుపు చేయడంలో సహాయం చేశారు. వేగంగా స్పందించిన ఫైర్ సిబ్బందికి అలాగే గ్రామ సర్పంచ్ ఎలుక ఆంజనేయులు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# సమ్మర్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- అప్పన్నపేట్ పీఎం శ్రీ పాఠశాలలను సందర్శించిన జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద**

**- ప్రత్యేక తరగతులు, కంప్యూటర్ శిక్షణ, పుస్తకాల పంపిణీపై సమీక్ష**



**పెద్దపల్లి, ప్రతినిధి మే 21 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి మండలం అప్పన్నపేట్ గ్రామంలోని పీఎం శ్రీ పాఠశాలలను జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద, సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ మల్లేశ్ గౌడ్ గురువారం సందర్శించారు. సమ్మర్ క్యాంప్‌లో భాగంగా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. సమ్మర్ క్యాంప్‌లో విద్యార్థులకు నిర్వహిస్తున్న గేమ్స్, యోగా, డాన్స్ ట్రైనింగ్, కంప్యూటర్ శిక్షణ తరగతులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాంప్‌లో పాల్గొన్న విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించని విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను కూడా పరిశీలించి బోధనా విధానాలపై ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద మాట్లాడుతూ విద్యార్థులు సమ్మర్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు. పాఠశాలలోని మౌలిక వసతులను కూడా పరిశీలించి అవసరమైన ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి, సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్‌తో కలిసి జిల్లా పుస్తకాల గోదాంను సందర్శించారు. పాఠ్యపుస్తకాల నిల్వలు, ఆయా మండలాలకు పంపిణీ పరిస్థితిపై గోదాం ఇన్‌చార్జి సతీష్‌ను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి అన్ని పాఠశాలలకు పుస్తకాల పంపిణీ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అప్పన్నపేట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం మాట్లాడుతూ పాఠశాలకు అవసరమైన డ్యూయల్ డెస్కులు, కంప్యూటర్ ల్యాబ్‌కు కుర్చీలు, విద్యార్థులకు అవసరమైన ఇతర సామగ్రి కల్పించాలని జిల్లా విద్యాశాఖాధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, రాజినేయుడు, ఆగయ్య, ఉపాధ్యాయులు అశోక్, రాజేశ్వర్, పీఈటీ సురేందర్, సీఆర్‌పీ తిరుపతి, సమ్మర్ క్యాంప్ ట్రైనింగ్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**-రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



కథలాపూర్, మే 21(ప్రజాజ్యోతి): ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సంబంధిత అధికారులుకు ఆదేశించారు. కథలాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. కలికోట, అంబారిపేట, తాండ్రియాల, గంబీర్‌పూర్ గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కలెక్టర్, ధాన్యం సేకరణ ప్రక్రియపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ, రవాణా ప్రక్రియల్లో నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. రైతులు విక్రయించిన ధాన్యానికి సంబంధించిన వివరాలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి, రైతుల ఖాతాల్లో సకాలంలో నగదు జమ అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా మిల్లుల వద్ద ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం త్వరితగతిన మిల్లులకు చేరేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, డీసీఓ మనోజ్ కుమార్, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాయికల్ మండల స్థాయి క్రీడలు ఘనంగా నిర్వహణ



**రాయికల్, మే 21 (ప్రజా జ్యోతి)** రాయికల్ పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల స్థాయి క్రీడలను ఘనంగా నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, మండల అధికారి చిరంజీవులు తెలిపారు. ఈ క్రీడల్లో బాలుర విభాగంలో వాలీబాల్, చెస్, షాట్‌పుట్ పోటీలు నిర్వహించగా, బాలికల విభాగంలో ఖోఖో, చెస్, షాట్‌పుట్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ కటకం రవి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విజేతలకు అభినందనలు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమన్నారు. ఎం.పీ.ఓ సుష్మ మాట్లాడుతూ క్రీడల్లో ముందుండే విద్యార్థులు చదువులో కూడా రాణిస్తారని అన్నారు. క్రీడల విజేతలలో బాలుర విభాగంలో వాలీబాల్‌లో రామాజీపేట జట్టు ప్రథమ స్థానం, రాయికల్ జట్టు ద్వితీయ స్థానం సాధించగా, చెస్‌లో మనీష్ ప్రథమ, అఖిలేష్ ద్వితీయ స్థానాలు పొందారు. షాట్‌పుట్‌లో రమేష్ ప్రథమ, ఉదయ్ ద్వితీయ స్థానాల్లో నిలిచారు. బాలికల విభాగంలో ఖోఖోలో అల్లీపూర్ జట్టు ప్రథమ, రాయికల్ జట్టు ద్వితీయ స్థానం సాధించగా, చెస్‌లో చైత్ర ప్రథమ, శాన్వి ద్వితీయ స్థానాలు పొందారు. షాట్‌పుట్‌లో శశిప్రియ ప్రథమ, అర్చన ద్వితీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార ్డ కౌన్సిలర్లు శ్రీధర్, రాకేష్ నాయక్, ఎస్‌జీఎఫ్ మండల కన్వీనర్ కృష్ణ ప్రసాద్, సీనియర్ ఉపాధ్యాయులు పొన్నం రమేష్, పీడీలు రాజగోపాల్, గంగాధర్, రమేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 14న యూపిఎస్సీ-సిఎస్ఎటి పరీక్ష శిక్షణ కొరకు ప్రవేశ పరీక్ష

**జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పి. నరేష్ కుమార్ నాయుడు**

**మే 31 లోపు సివిల్స్ ఉచిత శిక్షణ ప్రవేశ పరీక్ష దరఖాస్తు చేసుకోవాలి**

పెద్దపల్లి, ప్రతినిధి మే -21 ప్రజా జ్యోతి;

జూన్ 14న యూపిఎస్సీ-సిఎస్ఎటి పరీక్ష శిక్షణ కొరకు ప్రవేశ పరీక్ష నిర్వహణ ఉంటుందని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పి. నరేష్ కుమార్ నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ, హైదరాబాద్ వారు యూపిఎస్సి -- సిఎస్ఎటి 2027 పరీక్ష కోసం 100 మంది మైనారిటీస్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్‌ను నిర్వహిస్తోందని, ఇట్టి శిక్షణకు రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33 శాతం సీట్లు, అన్ని రిజర్వ్ కేటగిరీలలో వికలాంగులకు 5 శాతం సీట్లను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులు అందరూ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఉంటుందని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 5లక్షల రూపాయ ౦లకు మించకూడదని తెలిపారు.



యుపిఎస్సి (సిఎస్ఎటి -2026) యొక్క సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లో ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని సాధారణ/ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీస్ అభ్యర్థుల దరఖాస్తులు ఆన్‌లై https://cet.cgg.gov.in/tm-reisవెబ్ సైట్ ద్వారా మే 31 లోపు స్వీకరిస్తామని అన్నారు. యుపిఎస్సి (సిఎస్ఎటి -2027) శిక్షణ కోసం స్క్రీనింగ్ టెస్ట్ పరీక్ష జూన్ 14న ఉదయం 10.30 నుండి 12.30 గంటల వరకు జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల, రంగంపల్లిలో నిర్వహించబడు తుందని, ఇతర వివారాలకు ఆన్‌లైన్ ఇతర వివరాలకు www.cet.cgg.gov.in/tmreis వెబ్సైట్ లో, ఈ మెయిల్ directormscccctelangana@gmail.com , ఫోన్ నెం. 040-23236112 లో పని దినాలలో సంప్రదించాలని పి. నరేష్ కుమార్ నాయుడు ఆ ప్రకటనలో తెలిపారు.

# రైతుల దోపిడీపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి

ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలు, మట్టి--ఇసుక దందాలపై మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తీవ్ర ఆరోపణలు

"రైతులు రాత్రింబవళ్లు కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు"

"బార్దాన్ సంచులు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం"



పెద్దపల్లి, ప్రతినిధి మే 21 ప్రజా జ్యోతి: రాష్ట్రంలో రైతుల పరిస్థితి రోజురోజుకు దారుణంగా మారుతోందని, ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న అవ్యవస్థలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి డిమాండ్ చేశారు. పెద్దపల్లిలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యల నుంచి మట్టి--ఇసుక అక్రమాల వరకు పలు అంశాలపై తీవ్రస్థాయిలో స్పందించారు. వరి, మొక్కజొన్న రైతులు నెల రోజులుగా కొనుగోలు కేంద్రాల వద్ద రాత్రింబవళ్లు పడిగాపులు కాస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతులు ఎండలో, వర్షంలో ధాన్యం కాపాడుకుంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పాలకులకు కనీస చిత్తశుద్ధి లేదన్నారు. వరి ధాన్యానికి 40 కిలోల 650 గ్రాముల కంటే ఎక్కువ తూకం వేయించడం రైతులపై జరుగుతున్న బహిరంగ దోపిడీ అని దాసరి మనోహర్ రెడ్డి ఆరోపించారు. ధాన్యం గ్రేడింగ్‌లో అక్రమాలు చేసి రైతులకు రావాల్సిన అదనపు డబ్బును కొంతమంది రైస్ మిల్లర్లతో కుమ్మక్కై దోచుకుంటున్నారని మండిపడ్డారు. రైతుల శ్రమను దోచుకునే విధంగా కొనుగోలు ప్రక్రియ సాగుతోందని అన్నారు. ప్రభుత్వం రైతులకు అవసరమైన బార్దాన్ సంచులు కూడా సమకూర్చలేకపోవడం దురదృష్టకరమన్నారు. సంచులు కూడా రైతులనే కొనుక్కోమని చెప్పడం పాలకుల వైఫల్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, లారీలు అందుబాటులో లేక రైతులను ఇబ్బందులకు గురిచేయడం పూర్తిగా బాధ్యతారాహిత్యమని అన్నారు. మట్టి, ఇసుక దందాలపై కూడా ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. చెరువుల మట్టిని రైతుల భూసారం పెంచేందుకు మాత్రమే వినియోగించాలని, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. కొంతమంది అధికారుల సహకారంతో అక్రమాలు కొనసాగు తున్నాయని ఆరోపించారు. అప్పన్నపేట సింగిల్ విండో భవన ప్రారంభోత్సవంపై జరుగుతున్న తప్పుడు ప్రచారాలను కూడా ఆయన ఖండించారు. తాను ఎక్కడికీ పారిపోలేదని, కోర్టు హాజరు కారణంగానే అక్కడి నుంచి వెళ్లాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం అసత్య ప్రచారాలు చేయడం తగదన్నారు. రైతుల పక్షాన ఎప్పుడూ నిలబడ్డానని గుర్తు చేసిన దాసరి మనోహర్ రెడ్డి, తన హయాంలో ప్రతి మిల్లుకు లారీలు పంపించి ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నానన్నారు. ప్రజల నమ్మకంతోనే ఒంటరిగానే తిరుగుతున్నానని, నిజాలు తెలుసుకోకుండా విమర్శలు చేయడం మానుకోవాలని ప్రత్యర్థులకు హితవు పలికారు.

# రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

– కోనరావుపేటలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



కోనరావుపేట, మే. 21(ప్రజా జ్యోతి) రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం, అన్నారు. మండల కేంద్రంలో దివంగత మాజీ ప్రధాని ఒరాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి సాంకేతిక రంగంలో విశేష సేవలు అందించారని దేశం కోసం తన ప్రాణాలను త్యాగం చేశారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు సేవ భావం ప్రతి యువతకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఓటు హక్కు వయస్సును 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి రాజకీయాల్లో భాగస్వామ్యం కల్పించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కిందని కొనియాడారు. టెలిఫోన్ సెల్ ఫోన్ ఇంటర్నెట్ రంగాల అభివృద్ధికి ఆయన తీసుకొచ్చిన సంస్కరణలే కారణమని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాల సాధన కోసం రాహుల్ గాంధీ కృషి చేస్తున్నారని కాంగ్రెస్ కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, సింగిల్ విండో చైర్మన్ బండ నరసయ్య యాదవ్, జిల్లా నాయకులు చేపూరి గంగాధర్ గుప్తా, గొట్టె రుక్మిణి, బొర్రా రవీందర్, నాలుక సత్యం, భాస్కర్, నాయకులు అజీమ్ పాషా, భాస్కర్, బాలరాజు, నందు గౌడ్, శ్రీనివాస్, లక్ష్మన్, సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొలానికి నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తి -- 50 ఎకరాల్లో మంటల బీభత్సం

సుల్తానాబాద్, మే 21: (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తి పంట పొలానికి నిప్పంటించడంతో భారీ నష్టం సంభవించిన ఘటన గురువారం చోటుచేసుకుంది. మొదట చిన్నగా ప్రారంభమైన మంటలు ఎండల తీవ్రత, గాలుల వేగంతో ఒక్కసారిగా అదుపుతప్పి దాదాపు 50 ఎకరాల వ్యవసాయ భూమికి వ్యాపించాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. మంటలు వేగంగా వ్యాపించడంతో పొలాల సమీపంలోని సుమారు 20 బోరుబావులకు సంబంధించిన వైర్లు, మోటార్లు అగ్నికి ఆహుతయ్యాయి. పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడటంతో గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న స్థానికులు, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామపంచాయతీ వాటర్ ట్యాంక్ సహాయంతో మంటలను అదుపు చేసేందుకు శ్రమించారు. తీవ్రంగా ప్రయత్నించి మంటలను అదుపులోకి తీసుకురావడంతో మరింత నష్టం తప్పింది. ఈ ఘటనలో రైతులకు నష్టం వాటిల్లింది . బాధిత రైతులను ప్రభుత్వం గుర్తించి తక్షణమే నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని గ్రామ సర్పంచ్ గుడుగుల సతీష్ కోరారు. ఘటనపై అధికారులు విచారణ చేపట్టి, పొలానికి నిప్పంటించిన వ్యక్తిని గుర్తించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.



## డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా తూము రవీందర్ పటేల్



పెద్దపల్లి ప్రతినిధి, మే 21 ప్రజా జ్యోతి: అంతర్గాం మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన తూము రవీందర్ పటేల్ బదిలీపై పెద్దపల్లి డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన గురువారం తన నూతన పదవిలో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కార్యాలయ అధికారులతో సమావేశమైన రవీందర్ పటేల్ కార్యాలయ నిర్వహణ, ప్రజా సేవలపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సేవలను పారదర్శకంగా, ప్రజలకు సకాలంలో అందించే దిశగా పనిచేస్తానని తెలిపారు. అంతర్గాం మండలంలో తహసీల్దార్‌గా పనిచేసిన కాలంలో ప్రజలకు అందుబాటులో ఉండి పరిపాలనలో ప్రత్యేక గుర్తింపు పొందిన రవీందర్ పటేల్‌కు సహచర అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## బాధలో ఉన్న వారికి బాంధవ్యుడు లచ్చన్న



గంగాధర మే 21: (ప్రజా జ్యోతి): మండలంలోని కాసారం గ్రామానికి చెందిన అట్టిపెల్లి రమేష్ ఇటీవల అనారోగ్య సమస్యతో మృతి చెందాడు. రమేష్ కుటుంబ ఆర్థిక పరిస్థితిని గ్రామ సర్పంచ్ వేముల జ్యోతి - దామోదర్ సామాజిక సేవకుడు తూడి లచ్చన్న దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించిన లచ్చన్నస్వయంగా వారి ఇంటికి వెళ్లి బాధలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి (10000/-) పది వేల రూపాయల ఆర్థిక సహాయన్నీ అందజేశారు. లచ్చన్న సేవలను గ్రామస్తులు అభినందించారు. చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర, రామడుగు, చొప్పదండి, కొడిమ్యాల, మల్యాల, బోయినపల్లి, మండలాలకు సంబంధించిన పేదలకు ఆపదలో అండగా ఉంటూ..లచ్చన్న సామాజిక సేవలు చేస్తూ 'బాంధవ్యుడు అనే ఉత్తమ పేరును సంపాదించుకున్నాడు

## శ్రీరామ పురుషుల పొదుపు సంఘం 24వ వార్షిక మహాసభ



తిమ్మాపూర్ మే 21 ( ప్రజాజ్యోతి ) :- కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామంలో గురువారం శ్రీరామ పురుషుల పొదుపు సంఘం యొక్క 24వ ఆర్థిక మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ పొపు సంఘం యొక్క ముఖ్య ఉద్దేశం కుటుంబంలోని ఆర్థిక సమస్యలను తీర్చేందుకుగాను ఉపయోగపడుతుందని అలాగే ఈ పురుషుల సంఘం కులాలకు అతీతంగా రాజకీయ పార్టీలకు అతీతంగా నిర్వహించబడే ఈ పొదుపు సంఘం సమాజంలో ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అనంతరం నలుగురు డైరెక్టర్లకు గాను ఎలక్షన్స్ నిర్వహించగా ఈ ఎన్నికలలో పొదుపు సంఘం అధ్యక్షునిగా కేతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులుగా గణేష్ అలాగే డైరెక్టర్లుగా ఎడ్ల అనిల్ కుమార్ బావండ్ల రాజు , అడిచర్ల సతీష్, వడ్లకొండ రాము ఎన్నికయ్యారు అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నాపై మరింత బాధ్యత పెరిగిందని పొదుపు సంఘానికి తప్పకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## తంగళ్ళపల్లి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ 35 వర్ధంతి వేడుకలు



తంగళ్ళపల్లి మే 21(ప్రజా జ్యోతి) తంగళ్ళపల్లి మండల కేంద్రంలో దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జలగం ప్రవీణ్ టోనీ మాట్లాడుతూ దేశ ప్రజల కోసం అహర్నిశలు పనిచేసి ప్రాణత్యాగం చేసిన మహానేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశ యువతకు రాజకీయాల్లో భాగస్వామ్యం కల్పించేందుకు ఓటు హక్కువయస్సును 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించిన దూరదృష్టి నాయకుడు రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయిలో మహిళలకు అవకాశాలు కల్పించేందుకు స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లు తీసుకువచ్చి మహిళా సాధికారతకు బాటలు వేసిన నేతగా గుర్తు చేశారు. అలాగే దేశంలో సమాచార సాంకేతిక రంగ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన కృషి అమోఘమని,ఆయన వేసిన ఐటీ పునాదుల వల్లే నేడు భారతీయులు ప్రపంచవ్యాప్తంగా ఐటీ రంగంలో కీలక స్థానాల్లో కొనసాగుతున్నారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్తుపదార్థాలవిక్రయాలు,రవాణాపై కఠినచర్యలుతప్పవు- రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం.



వేములవాడ,మే,21:ప్రజాజ్యోతి. వేములవాడ రూరల్ మండలం లోని గ్రామాలలో కిరాణా, పాన్ షాప్స్,బస్టాండ్ పరిసర ప్రాంతాలలో డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా విక్రయాలను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు ఈరోజు పోలీసు అధికారులు నార్కోటిక్ డాగ్ సహాయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు.జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసులు నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.ప్రజల సహకారంతోనే మత్తు పదార్థాల నిర్మూలన, భద్రతా చర్యలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం పేర్కొన్నారు.

# సుడా అభివృద్ధి పనుల పై సమీక్షా సమావేశం





కరీంనగర్ టౌన్, మే 21( ప్రజాజ్యోతి ) కరీంనగర్ శాతవాహన అర్బన్ డెవలప్మెంట్అ థారిటీ అభివృద్ధి, పనుల పురోగతి నేపథ్యంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయం నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, నగరపాలక సంస్థ కమీషనర్ సుడా వైస్ చైర్మన్ ప్రఫుల్ దేశాయ్, ప్లానింగ్ విభాగం అధికారులు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అర్బన్ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ సుడా పరిధిలో జరుగుతున్న పలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల పురోగతిని విభాగాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా నూతన మాస్టర్ ప్లాన్ డెవలప్‌మెంట్ ప్రక్రియ ఏ దశలో ఉందనే అంశంపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. దీంతో పాటు లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం (రా=రా) దరఖాస్తుల పరిశీలన వేగవంతం, నిబంధనల ప్రకారం భవన నిర్మాణ అనుమతులు, పరిశ్రమల స్థాపనకు అవసరమైన ఇండస్ట్రియల్ అనుమతులు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంగారిక లేఅవుట్ అభివృద్ధి పనుల ప్రస్తుత స్థితిగతులు, మౌలిక వసతుల కల్పన, సుడా సొంత నిధులతో నగర పరిధిలో మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో చేపట్టిన వివిధ మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాల పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమావేశంలో అర్బన్ డెవలప్మెంట్ సెక్రటరీ జయేష్ రంజన్ అధికారులకు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ చిత్ర మిశ్రా, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్‌లు సుడా పరిధిలో జరుగుతున్న పనుల వివరాలను సెక్రటరీకి వివరించారు. నూతన మస్టర్ ప్లాన్ రూప కల్పన వేగవంతం, సుడా నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనుల వేగవంతం పై వివరించారు. శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కి శాశ్వత ఉద్యోగులను నియమించాలని సుడా చైర్మన్ నరెంధర్ రెడ్డి సెక్రటరీని కోరారు. ఈ సందర్భంగా అర్బన్ డెవలప్మెంట్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ మాట్లాడుతూ సుడా నిధులతో చేపట్టిన అన్ని రకాల అభివృద్ధి పనులను నిర్దేశిత కాలపరిమితిలోగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో పని చేస్తూ మాస్టర్ ప్లాన్ రూప కల్పనను వేగవంతం చేయాలని సూచించారు. అంతే కాకుండా పట్టణాన్ని అభివృద్ధి చేయడానికి ల్యాండ్ పూలింగ్ విధానం ను పూర్తి స్థాయిలో అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ప్లానింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల సత్వర పరిష్కారమే లక్ష్యం

**– కమిషనరేట్‌లో సీపీ క్రైమ్ రివ్యూ మీటింగ్..**

**– పోలీస్ అధికారులకు కీలక ఆదేశాలు**




కరీంనగర్ క్రైం,మే 21,ప్రజాజ్యోతి: కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా పరిష్కరించి, శాంతిభద్రతల పరిరక్షణే ప్రధాన ధ్యేయంగా అధికారులు పనిచేయాలని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సూచించారు.గురువారం కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో అధికారులు తమ పరిధిలోని పెండింగ్ కేసుల డైరీలు సమర్పించి కేసుల పురోగతిని వివరించారు. 2024 వరకు పెండింగ్‌లో ఉన్న పాత కేసులు,ఈ ఏడాది నమోదైన గ్రేవ్ క్రైమ్స్, మహిళలపై నేరాలు,పోక్సో కేసులపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సీపీ ఆదేశించారు.వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని సూచించారు.నగరంలో విజిబుల్ పోలీసింగ్ స్పష్టంగా కనిపించేలా రాత్రి, పగలు తేడా లేకుండా పెట్రోలింగ్ నిర్వహించాలని, డయల్-100 ద్వారా వచ్చే ఫిర్యాదులకు వెంటనే స్పందించాలని పేర్కొన్నారు.రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్ల కదలికలపై నిరంతర నిఘా ఉంచి, అవసరమైతే ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.హోటళ్లు, లాడ్జీలలో సరైన గుర్తింపు కార్డులు, ఫోన్ నంబర్లను ధృవీకరించిన తర్వాతే గదులు అద్దెకు ఇవ్వాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇటీవల నేపాలీ ముఠాలకు సంబంధించిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న నేపాలీ కార్మికుల వివరాలను పోలీస్ స్టేషన్ వారీగా నమోదు చేయాలని సూచించారు. బ్యాంకులు, జ్యువెలరీ షోరూమ్‌లలో సెక్యూరిటీ ఆడిట్ నిర్వహించి భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్, నంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రత్యేక నాఖాబందీ కార్యక్రమాలు నిర్వహించాలని, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్‌ల ద్వారా ప్రజలతో మమేకమై సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని సూచించారు.మహిళా సిబ్బందికి బ్లూ కోల్ట్స్ విధులు కేటాయించాలని అధికారులను ఆదేశించారు.రానున్న బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకుని పశువుల అక్రమ రవాణా జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. కమిషనరేట్ వ్యాప్తంగా మరిన్ని సీసీ కెమెరాల ఏర్పాటు, ఇప్పటికే ఉన్న కెమెరాలు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, అదనపు డీసీపీ వెంకటరమణ,ఏసీపీలు శ్రీనివాస్, వేణుగోపాల్, శ్రీనివాస్ జి, విజయకుమార్, వెంకటస్వామి, మాధవి, సతీష్, ప్రతాప్‌తో పాటు కమిషనరేట్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# దళితులను ఆలయంలోకి అడ్డుకున్న వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

**- దళిత సంఘాల డిమాండ్. డిసిపికి కలిసి వినతి**



సుల్తానాబాద్, మే 21: (ప్రజా జ్యోతి) శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో రేణుక ఎల్లమ్మ బోనాల జాతర సందర్భంగా దళితులను ఆలయంలోకి నిరాకరించిన ఘటనపై కేసు నమోదై మూడు రోజులు గడిచినా నిందితులను ఇప్పటివరకు అరెస్ట్ చేయకపోవడం పట్ల దళిత సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసులో ఉన్న వారిని వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాలని గురువారం డిమాండ్ చేశారు. సోమవారం గ్రామంలో నిర్వహించిన ఎల్లమ్మ బోనాల సందర్భంగా దళిత మహిళలు బోనాలు ఎత్తుకొని వచ్చినప్పటికీ వారిని ఆలయంలోకి రానీయకుండా అడ్డుకోవడం, దాదాపు ఆరు గంటల పాటు బయటే నిలిపివేయడం దారుణమని నాయకులు మండిపడ్డారు. ఇది రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులను కాలరాసే చర్య అని, దళితుల పట్ల కుల వివక్షకు ఇది నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై గ్రామానికి చేరుకున్న దళిత సంఘాల ప్రతినిధులు బాధిత కుటుంబాలను పరామర్శించి సంఘటనకు సంబంధించిన వివరాలు సేకరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినప్పటికీ నిందితులపై చర్యలు తీసుకోవడంలో ఆలస్యం ఎందుకు జరుగుతోందని ప్రశ్నించారు. కేసులో ఉన్న దాదాపు 20 మందిని వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా జిల్లా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను సహించబోమని హెచ్చరించారు. గ్రామంలో శాంతి భద్రతలు కాపాడుతూ బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఈ సమావేశంలో ఆది జాంబవ అరుంధతి రాష్ట్ర అధ్యక్షుడు కోటగిరి పాపయ్య, మహనీయుల ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొంకూరి కైలాసం, మాదిగ జాగృతి జిల్లా అధ్యక్షుడు ఏదుల శంకరయ్య, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాతంగి రేవంత్, సీనియర్ అంబేద్కర్ సంఘం జిల్లా నాయకుడు న్యాతరి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు సంకెనపల్లి లక్ష్మణ్‌తో పాటు వివిధ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం బాధితులు, దళిత సంఘాల నాయకులు కలిసి పెద్దపల్లి డిసిపి భూక్య రామ్ రెడ్డిని కలిసి కేసులో నమోదైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

# కరీంనగర్ కార్పొరేషన్ కు నిధుల వరద

- యూసీఎఫ్ కింద రూ.840 కోట్ల విలువైన పనులకు ఆమోదం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో నిధులు
- హర్షం వ్యక్తం చేసిన మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు




కరీంనగర్ బ్యూరో, మే 21(ప్రజాజ్యోతి) కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు నిధుల వరద రానుంది. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) స్కీం కింద కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం రూ. 840 కోట్ల విలువైన పనులకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ మేరకే కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ కార్యదర్శి హీరాలాల్ మిశ్రా నుండి తాజాగా రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ అందింది. ఈ నిధులతో కరీంనగర్ లో స్కై వాక్ లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జీలు, మోడల్ రోడ్లను నిర్మించనున్నారు. డ్రైంయిన్లనుపునరుద్ధరించనున్నారు. వరద నీటి నివారణ చర్యలకు సంబంధించిన కార్యక్రమాలను అమలు చేయనున్నారు. మొత్తంగా ఈ నిధులు సద్వినియోగమైతే కరీంనగర్ రూపురేఖలే మారబోతున్నాయి. హైదరాబాద్ తరువాత అధునాతన సౌకర్యాలు కరీంనగర్ లో అందుబాటులోకి రానున్నాయి. పట్టణ రవాణా మెరుగుదలకు మోడల్ రోడ్లు, జంక్షన్ల అభివృద్ధి, స్కైవాక్‌లు, నాన్-మోటరైజ్డ్ ట్రాన్స్‌పోర్ట్ సదుపాయాలతోపాటు ఫుట్ ఓవర్ బ్రిడ్జల నిర్మాణం, అభివృద్ధి కోసం రూ. 630 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించగా ఆ ప్రతిపాదనలకు కేంద్రం ఆమోదం తెలిపింది. అట్లాగే డ్రెయిన్ల పునరుద్ధరణ, వరద నివారణ చర్యల కోసం రూ.130 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించగా ఆమోదం లభించింది. అట్లాగే కరీంనగర్‌లో సమగ్ర ఘన వ్యర్థాల నిర్వహణ రూ. 80 కోట్లకు ఆమోదం తెలిపింది. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కు చెందిన అపెక్స్ కమిటీ ఈనెల 11న ఢిల్లీలో సమావేశమై ఈ ప్రతిపాదనలకు సూత్రప్రాయంగా ఆమోదం తెలపడంతోపాటు కమిటీ ఆదేశాల మేరకు గత శనివారం నాడు కేంద్ర అధికారుల బృందం కరీంనగర్ లో పర్యటించి వెళ్లిన విషయం తెలిసిందే. తాజాగా ఆయా ప్రతిపాదనలకు తుది ఆమోదం తెలపడం గమనార్హం.

**పట్టుపట్టి యూసీఎఫ్ నిధులను సాధించుకున్న బండి సంజయ్**

తొలుత రాష్ట్ర ప్రభుత్వం పంపిన యూసీఎఫ్ ప్రతిపాదనల జాబితాలో కరీంనగర్ లేదు. వరంగల్ కార్పొరేషన్ ప్రతిపాదనలను మాత్రమే యూసీఎఫ్ స్కీంలో చేర్చారు. ఖమ్మం-వరంగల్-కరీంనగర్ కారిడార్ ను కూడా ఈ స్కీంలో చేర్చారు. అందులో భాగంగా ఆయా ప్రతిపాదనలకు సంబంధించి డీపీఆర్ (సమగ్ర ప్రాజెక్టు నివేదిక)ను కూడా కేంద్రానికి పంపారు. ఈ విషయం తెలుసుకున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను సైతం యూసీఎఫ్ జాబితాలో చేర్చాల్సిందేనని పట్టుపట్టారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కరీంనగర్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్న వెంటనే కరీంనగర్ అభివృద్ధి, ఆధునీకరణ లో భాగంగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఆగమేఘాల మీద ప్రతిపాదనలు రూపొందించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రానికి పంపారు. ఇదే అంశంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ లను కలిసి ఈ ప్రతిపాదనలను ఆమోదించాలని కోరారు. పలుమార్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతోనూ చర్చించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కరీంనగర్ ప్రతిపాదనలను ఆమోదించాలంటూ పట్టుపట్టారు. బండి సంజయ్ పట్టుదల నేపథ్యంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ నుండి వచ్చిన 3 ప్రతిపాదనలకు యూసీఎఫ్ నేషనల్ అపెక్స్ కమిటీ ఆమోదం తెలిపింది. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) స్కీంలో భాగంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు రూ. 840 కోట్ల నిధుల మంజూరు కావడంపట్ల కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ కార్పొరేటర్లు హర్షం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ లకు ధన్యవాదాలు తెలిపారు. కరీంనగర్ కార్పొరేషన్ కు ఇంత పెద్ద ఎత్తున నిధులు రావడం వెనుక కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ క్రుషి మర్చిపోలేనిదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒత్తడి తేవడంతోపాటు కేంద్రాన్ని ఒప్పించి యూసీఎఫ్ జాబితాలో కరీంనగర్ ను చేర్పించి ఆయా ప్రతిపాదనలకు ఆమోదింప జేయడంలో బండి సంజయ్ ఎనలేని క్రుషి చేశారని పేర్కొన్నారు.

# మండేపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



తంగళ్ళపల్లి మే21(ప్రజా జ్యోతి) తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న వారికి సర్పంచ్ గాధగోని సాగర్ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎండలో డి హైడ్రేట్ కాకుండా ఉండడానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది. ఎండకు శరీరం డిహైడ్రేట్ అవుతుందని అత్యధికంగా నీరు తీసుకోవడం ద్వారా శరీరానికి ఎంతో మేలు అని తెలిపారు. ఎండలో పనిచేసిన కూలీలకు కాసేపు నీడలో విశ్రాంతి తీసుకోవడానికి పందిరి,గ్రీన్ షేడ్ నెట్స్ వేయడం జరిగిందని ఏమైనా గాయాలు అయినప్పుడు ఫస్ట్ ఎయిడ్ బాక్స్ అందుబాటులో ఉందని అన్నారు. ఎండకు వడదెబ్బ తగలకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాధగోని సాగర్,ఉప సర్పంచ్ ఆస సందీప్,వార్డు సభ్యులుకొమ్మెట మల్లేశం,జడల ఆనంద్,యాస మధు,వార్డు సభ్యులు,గ్రామ కార్యదర్శి ప్రశాంత్,ఫీల్డ్ అసిస్టెంట్ దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి రోజు వేడుకలు ఘనంగా

**గీన్ ఇండియా ఛాలెంజ్ హరిత హారం సేనలో మొక్కనాటిన రెండ్ల వెంకటేష్ అనిత దంపతులు**



బోయినిపల్లి మండలం తడగొండ గ్రామం మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా తడగొండ గ్రామంలోనీ ఇంటి ఆవరణలో మొక్క నాటిన రెండ్ల వెంకటేష్ అనిత ఈ సందర్భంగా మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తు కోసం ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అద్భుతంగా ముందుకు సాగుతోందని మనం చూస్తున్న ఉష్ణోగ్రత తగ్గాలి అంటే విరిగా మొక్కలు నాటి వాటిని కాపాడాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిందం రమేష్, మున్నూరుకపు అధ్యక్షులు సింగరి రమేష్,వర్డ్ మెంబర్ బుర్ర రాజు, చేపూరి మహిపాల్, పొన్నం తిరుపతి,మూదం కమలాకర్, చిందం శేషి,సింగరి నరేష్,మరియు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



సుల్తానాబాద్, మే 21:( ప్రజా జ్యోతి) మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా సుల్తానాబాద్‌లో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తన నివాసంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. యనతో పాట ు సుల్తానాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి, సాంకేతిక రంగ పురోగతి, యువతకు అవకాశాల కల్పనలో రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ ఆధునీకరణకు ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుం దన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని రాజీవ్ గాంధీకి ఘనంగా నివాళులు అర్పించారు.

# 22 న ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సభ

**– సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు**
**– జిల్లాలోని ప్రజలు సభకు తరలివచ్చి విజయవంతం చేయాలి**
**– జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**–ఐడీఓసీలో సమీక్ష సమావేశం**



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే -21(ప్రజాజ్యోతి) ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 22 వ తేదీన శుక్రవారం జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి సభ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపట్టనున్న జిల్లా స్థాయి సభ పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలపై విస్తృత అవగాహన కల్పించడం, పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, స్థానిక సమస్యలు, అభివృద్ధి ప్రాధాన్యతలను గుర్తించడంతో పాటు రాబోయే రోజుల్లో చేపట్టబోయే ప్రభుత్వ పథకాల గురించి తెలియజేయడం, తదితర అంశాలపై ఈ సభ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. మార్చి 6 వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో సభలు నిర్వహించడంతో పాటు ప్రతీ వారం వివిధ శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లా స్థాయి సభ సిరిసిల్ల పట్టణ రగుడు సమీపంలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్లో శుక్రవారం ఉదయం 10.00 గంటలకు నిర్వహించనున్నామని వెల్లడించారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. అలాగే యువజన, క్రీడా వారోత్సవాల సందర్భంగా 22 వ తేదీ సాయంత్రం 06.00 గంటలకు సిరిసిల్ల పట్టణం కొత్త చెరువు వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించడానికి జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు తరలిరావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ రాజేందర్ రెడ్డి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, డీపీఆర్ఓ ఏడుకొండలు, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ వినియోగించుకొని.. ఆర్థికంగా ఎదగాలి

**– ఆర్ సెటీ శిక్షణ కోర్సులతో యువతకు మేలు**
**– జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**– రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆర్ సెటీ శిక్షణా కేంద్రం ప్రారంభం**



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే -21 (ప్రజాజ్యోతి) ఉచిత శిక్షణను యువతీ యువకులు వినియోగించు కోవాలని, ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ, బ్యాంకుల సహకారంతో ఆర్ సెటీ (రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్) ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నెహ్రూ నగర్ శిక్షణా కేంద్రంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గురువారం ప్రారంభించారు. శిక్షణ ఇచ్చే, ట్రైనింగ్, వసతి గదులను ప్రారంభించి.. పరిశీలించారు. ఈ సందర్భంగా మగ్గం వర్క్ కింద శిక్షణ పొంది పలువురు అభ్యర్థులు సిద్ధం చేసిన వస్త్రాలను పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజూ ఎన్ని గంటలు శిక్షణ పొందుతున్నారో ఆరా తీశారు. మగ్గం వర్క్ తర్ఫీదు పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గతంలో ఉమ్మడి జిల్లా కేంద్రంలోనే ఆర్ సెటీ కేంద్రాలు ఉండేవని, ఇప్పుడు మన జిల్లాలో కూడా అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. జిల్లాలోని యువతీ యువకులు ఇక్కడ అందించే ఉచిత వసతి, భోజనం, శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. శిక్షణలో భాగంగా అందించే ప్రతి మెలకువను ఎంతో శ్రద్ధ, ఆసక్తితో నేర్చుకొని.. స్వయం ఉపాధిలో ఆ అంశాలు వినియోగించాలని సూచించారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ.. ఆర్థిక స్వాతంత్రం సాధించాలని ఆకాంక్షించారు. మరో పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని పిలుపు నిచ్చారు. మార్కెట్, పరిశ్రమల అవసరాలు, అభ్యర్థుల డిమాండ్ కు అనుగుణంగా నూతన కోర్సులు ప్రారంభించాలని, ఏడాది అంతా శిక్షణ అందించాలని నిర్వాహకులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, యూబీఐ డీజీఎం నటరాజ్, ఏజీఎం శ్రీనివాసరావు, ఎల్ డీ ఎం మల్లికార్జున రావు, శిక్షణ కేంద్రం బాధ్యులు, బ్యాంక్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## అనాధ పిల్లల సంక్షేమానికి ప్రభుత్వం అండ
## మహిళా సాధికారికతకు ప్రాధాన్యం



ధర్మారం,మే21(ప్రజాజ్యోత్ ): పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ప్రతిపాక గ్రామంలో గురువారం జిల్లా మహిళా సాధికారికత కోఆర్డినేటర్ దయా అరుణ ఉపాధి హామీ కూలీలకు, ప్రాథమిక పాఠశాలలో మహిళలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ అరుణ మాట్లాడుతూ సమాజంలో మహిళల సాధికారికతతో పాటు అనాధ పిల్లల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ముఖ్యంగా తల్లి లేదా తండ్రిని కోల్పోయిన చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చైల్డ్ వెల్ఫేర్ పథకాల ద్వారా వారికి విద్య,ఆరోగ్యం,ఆర్థిక సహాయం అందించే చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు అవసరమైన సదుపాయాలు, విద్యా సహాయం,వసతి, ఆరోగ్య సేవలు కల్పించడంతో పాటు వారి హక్కులను పరిరక్షించేలా చర్యలు కొనసాగుతున్నాయి. పిల్లలు చదువులో వెనుకబడకుండా పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా అసంఘటిత రంగ కార్మికుల కోసం ప్రభుత్వం అందిస్తున్న లేబర్ కార్డుల ద్వారా అనేక ప్రయోజనాలు కలుగుతున్నాయని తెలిపారు. కార్మికుల పిల్లలకు విద్యా సహాయం,ప్రమాద బీమా,ప్రసూతి సాయం, వైద్య సహాయం వంటి పథకాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. కార్మికులు తప్పనిసరిగా లేబర్ కార్డులు నమోదు చేసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్వయం సహాయక సంఘాలకు రుణాలు,ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమాజంలో బలహీన వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని,అనాధ పిల్లలు, మహిళలు,కార్మిక కుటుంబాలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి కొనసాగుతోందని పేర్కొన్నారు.

## ఉపాధి హామీ కూలీ అస్వస్థత..

**స్పందించిన సర్పంచ్ అంబటి చైతన్యబి శేఖర్,**



కోనరావుపేట, మే.21(ప్రజా జ్యోతి) మండలంలోని శివంగలపల్లి గ్రామం లో గురువారం నాడు ఉపాధి హామీ కూలి ఇస్కిల్లా చంద్రయ్య, ఎండ తీవ్రత తట్టుకోలేక ఒక్కసారిగా స్పృహ కోల్పోయి కింద పడడంతో వెంటనే తోటి కూలీలు గ్రామ సర్పంచ్ అంబటి చైతన్య శేఖర్, సహాయంతో అతనిని హుటాహుటిన ఆసుపత్రికి తరలిం చరూ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎండలు తీవ్రంగా ఉన్న సేపద్యంలో ఉపాధి హామీ కూలీలు పనులకు వెళ్లి ఉదయం 10 గంటల లోపు పని ముగించుకొని ఇంటికి తిరిగి రావాలని సూచించారు. ఉదయం 10 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని కోరారు. ఈ ఘటనలో సహకరించిన కూలీలు గ్రామస్తులు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు.